


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక





TELANGANA RISING

## ఛలో మహబూబ్ నగర్

30 నవంబర్, 2024







ఒకే సంవత్సరంలో వ్యవసాయానికి
**రూ. 54,280 కోట్లు**
ఖర్చుచేసిన ఏకైక
**రైతు ప్రభుత్వం**
మన ప్రజా ప్రభుత్వం

## రైతు పండుగ



**రూ. 2 లక్షల రుణమాఫీ**
**22,22,067 మంది** రైతులకు **రూ. 18 వేల కోట్లు**

**సన్నాలకు రూ. 500 బోనస్**

| | | | |
|---|---|---|---|
| రైతుకి పెట్టుబడి సహాయం **రూ. 7,625 కోట్లు** | వ్యవసాయానికి ఉచిత విద్యుత్ **రూ. 10,444 కోట్లు** | ధాన్యం కొనుగోలు **రూ. 10,547 కోట్లు** | వరదల వల్ల పంట నష్టానికి ఆర్థిక సహాయం ఎకరాకు **రూ. 10 వేలు** |

**42,15,670 మంది రైతులకు** భీమా కవరేజ్ నిమిత్తం **రూ. 1,433.33 కోట్లు** ప్రీమియం చెల్లింపు.

పచ్చి రొట్ట ఎరువు తయారీకి **2,36,620 మంది రైతులకు** **రూ. 64.65 కోట్లు సబ్సిడీ**గా అందజేత.

అకాల వర్షాల మూలంగా నష్టపోయిన **94,672 మంది** రైతులకు **రూ. 95.38 కోట్లు పంట నష్టం చెల్లింపు.**

మార్క్ ఫెడ్ ద్వారా **రూ. 611 కోట్లు** రూపాయలతో **87,094 మంది రైతుల నుండి ధాన్యం సేకరణ.**

వ్యవసాయ సంబంధిత **నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణ** పనులకు **రూ. 10,000 కోట్లు** చెల్లింపు.

**హార్టికల్చర్ / ఆయిల్ పామ్ సాగు సబ్సిడీ** కింద **50,425 మంది రైతులకు రూ. 227.38 కోట్లు** అందజేత.

వ్యవసాయ **మార్కెట్ యార్డులలో రూ. 181.98 కోట్ల** వ్యయంతో వివిధ **అభివృద్ధి పనుల నిర్మాణం.**

## ప్రగతి పథం.. సకల జనహితం.. మన ప్రజా ప్రభుత్వం!

ప్రచురించినవారు: వ్యవసాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం

# విశాలభారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్ 30.11.2024 | 24 క్యారెట్లు 79,215.00 | కిలో వెండి 99,102.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:38

www.vishalabharati.com


# ఆపరేషన్ తెలంగాణ..

## బీజేపీ అధిష్టానం సరికొత్త ప్లాన్

డిసెంబర్‌లో కొత్త అధ్యక్షుడి నియామకం




- సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై దృష్టి
- 2028లో గెలుపే లక్ష్యంగా అడుగులు
- పలువురు కీలక నేతలకు గాలం
- జీహెచ్ఎంసీపై స్పెషల్ ఫోకస్
- నేతలకు కీలక సూచనలు చేసిన ప్రధాని మోడీ
- కాంగ్రెస్‌ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాట
- రేపటి నుంచి వారం రోజులు నిరసనలు

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన నేపథ్యంలో బీజేపీ ఇక తెలంగాణపై దృష్టి సారించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోవడంతోపాటు రాజకీయ వ్యూహాలకూ పదును పెట్టే యోచనలో ఉంది. దక్షిణాదికి తెలంగాణను గేట్‌వేగా భావిస్తున్న బీజేపీ అగ్రనాయకత్వం.. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో ఉంది. ఇందుకు అనుగుణంగా ఇప్పటికే అంతర్గత కార్యాచరణ అమలు చేస్తోంది.

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

తాజాగా మహారాష్ట్ర ఫలితాల జోష్‌ను తెలంగాణలో కొనసాగించేందుకు సమాయత్తమవుతోందని పార్టీ ముఖ్యనేతలు చెబుతున్నారు. ఇందులో భాగంగా పార్టీని సంస్థాగత బలోపేతం చేయాలని, జీహెచ్ఎంసీతో పాటు ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని రాష్ట్ర పార్టీని జాతీయ నాయకత్వం ఆదేశించింది. ఇటీవల రాష్ట్ర నేతలతో ప్రధాని మోడీ భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సమావేశంలో వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా నేతలకు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్‌సర్కారుపై పోరుబాట..**

గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో కమలం వికాసం కనిపించింది. ఆ పార్టీ తరపున 8 మంది ఎమ్మెల్యేలు

..మిగతా 3 లో



# నిరుపేదలకే ఫస్ట్..



- త్వరలో ఇందిరమ్మ ఇళ్లు..
- సొంత స్థలాలున్న వారికి ప్రాధాన్యం
- అదనపు గది నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్..
- యాప్‌లో లోటుపాట్లు లేకుండా చర్యలు
- పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయాలి..
- గృహ నిర్మాణ శాఖను బలోపేతం చేయండి
- అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్లపై శుక్రవారం సాయంత్రం తన నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన

..మిగతా 3 లో




# ఇథనాల్ ఫ్యాక్టరీ పాపం బీఆర్ఎస్‌దే

- గత ప్రభుత్వంలో అడ్డగోలుగా అనుమతులు
- విచారణలో వెలుగులోకి సంచలన విషయాలు
- కీలక పత్రాలు బయటపెట్టిన ప్రభుత్వం
- తలసాని కొడుకుకు మేలు చేసేందుకే నిర్ణయం
- కేంద్రం అనుమతి లేని ఉత్పత్తులకు నాటి కేబినెట్ ఆమోదం


4 లో



# తగ్గేదేలే..

- జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమే
- అక్రమ కేసులకు భయపడం
- ప్రజా సమస్యలపై కొట్లాడుతాం
- ఏడాదిలో అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం
- శాంతియుతంగా పోరాటం చేయాలి
- ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు

3 లో



# కాంగ్రెస్ బలోపేతానికి కఠిన నిర్ణయాలు

- ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

3 లో

# కొత్త రూపంలో తెలంగాణ తల్లి..

- సీఎం రేవంత్ రెడ్డి మార్క్
- వీర వనితకు రూపంగా విగ్రహం
- కాంగ్రెస్‌పార్టీ ఆఫీసులోని విగ్రహానికి పోలికలు
- పనులు పరిశీలించిన సీఎం రేవంత్



విశాలభారతి, స్టేట్ బ్యూరో:

సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పనులు చకచకా జరుగుతున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి దగ్గరుండి మరీ పనులను చేపిస్తున్నారు. ఇందులో భాగంగానే.. తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును నేడు (నవంబర్ 29న) స్వయంగా వెళ్లి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఇబ్రహీంపట్నం

..మిగతా 3 లో



# లగచర్ల భూసేకరణ రద్దు

- రైతుల ఆందోళనతో వెనక్కు తగ్గిన ప్రభుత్వం
- భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు
- త్వరలో ఇండస్ట్రీయల్ పార్క్ పేరుతో కొత్త నోటిఫికేషన్
- టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రాధాన్యం

4 లో



# సంక్రాంతికి రైతు భరోసా

- ఎకరాకు రూ.7500వేల చొప్పన పంపిణీ
- వచ్చే నెలలో ఇందిరమ్మ ఇళ్లు
- మూడేళ్లలో ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు
- కేసీఆర్ 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కట్టలే
- ప్రభుత్వంపై బావాబామ్మర్దులు దుష్ప్రచారం
- మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. నిజామాబాద్

..మిగతా 3 లో



# డిప్యూటీ సీఎం నాకొద్దు..

- అలకబూనిన ఏక్‌నాథ్ షిండే
- మంత్రి పదవులపై బేదాభిప్రాయాలు
- సీఎం పదవిపై వీడని సస్పెన్స్

3 లో

# కవిత జైల్లో ఉన్నప్పుడే కేటీఆర్ హ్యాపీ

## కేసీఆర్ ఫ్యామిలీలో గొడవలు

- ఒక్కటి కాబోతున్న కవిత, హరీశ్‌రావు
- పార్టీ ప్రతిష్ట దిగజారుస్తున్న కేటీఆర్
- త్వరలోనే చేసిన తప్పలకు జైలుకు పంపిస్తాం
- ఫుడ్ పాయిజన్ వెనుక ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం
- ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు కుట్రలు
- మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

మాజీ మంత్రి కేటీఆర్ తమ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. శుక్రవారం నాడు మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కేటీఆర్, ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్‌ది థర్డ్ ప్లేస్ అని, అందుకే ఆయన మానసికంగా ఆందోళన చెందుతున్నారని కొండా సురేఖ తెలిపారు. కవిత జైల్లో ఉన్నప్పుడు కేటీఆర్ హ్యాపీగా ఉన్నాడని, చెల్లి జైలు నుంచి బయటకు రావడంతో ఇప్పుడు రకరకాల వార్తలు బయటకు వస్తున్నాయని అన్నారు. కేటీఆర్ చేస్తున్న పనులకు బీఆర్ఎస్ పార్టీ



ప్రతిష్ట దిగజారిపోతుందని దీంతో కేసీఆర్ సైతం కవితకు ప్రముఖ స్థానం ఇవ్వబోతున్నారనే ప్రచారం జరుగుతున్నదని అన్నారు. కేసీఆర్ కుటుంబంలో కవిత

..మిగతా 3 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
30.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## డిప్యూటీ సీఎం నాకొద్దు..

విశాలభారతి, నేషనల్ బ్యూరో: ఫలితాలు విడుదలై ఏడు రోజులు గడుస్తున్నా మహారాష్ట్ర సీఎం పదవిపై ఇంకా సస్పెన్స్ వీడలేదు. వారం రోజులు గడుస్తున్నా సీఎం ఎవరన్నది ఇంకా తేలలేదు. నిన్న సాయంత్రం అమిత్ షా బీజేపీ నేత ఫడ్నవీస్, శివసేన నేత షిండే, ఎన్సీపీ అజిత్ పవార్ కలిశారు. అయితే.. ముంబైలో జరగాల్సిన మహాయుతి మీటింగ్ ఆకస్మికంగా రద్దు కావడం సంచలనంగా మారింది. దీంతో షిండే అనూహ్యంగా స్వగ్రామం సతారాకు వెళ్లిపోయారు. అత్యవసరంగా షిండే సతారాకు వెళ్లడంతో ఆయన అసంతృప్తిగా ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. ప్రభుత్వ ఏర్పాటుపై ఆయన తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. సీఎం అభ్యర్థి ఎంపికను అమిత్ షా, మోదీకే షిండే వదిలేసినట్లు తెలుస్తోంది.అయితే సీఎం, డిప్యూటీ సీఎం పదవులపై ఏకాభిప్రాయం వచ్చినా.. మంత్రి పదవుల విషయంలో బేధాభిప్రాయాలు వస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. డిప్యూటీ సీఎంగా ఉండేందుకు షిండే విముఖత చూపుతున్నట్లు తెలుస్తోంది. సీఎంగా ఫడ్నవీస్ పేరు ఖరారు కాగా.. అత్యంత కీలకమైన హోం శాఖను తన దగ్గరే ఉంచుకోవాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ ఎన్సీపీకి ఫైనాన్స్ శాఖను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. షిండే వర్గానికి అర్బన్ డెవలప్‌మెంట్, పబ్లిక్ వర్క్స్ శాఖను ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

GENERAL NEWS



# నిరుపేదలకే ఫస్ట్..

తరువాయి భాగం

సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**అదనపు గది నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్**

ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని సీఎం రేవంత్ అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని దిశానిర్దేశం చేశారు. ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ పాల్గొన్నారు.

## తగ్గేదేలే..జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమే

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాజకీయాల్లో తన జైలు జీవితం చిన్న గ్యాప్ మాత్రమేనని... అక్రమ కేసులు పెట్టినంత మాత్రాన వెనక్కి తగ్గేది లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శుక్రవారం నాడు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఓ టీవీ చానల్ తో మాట్లాడుతూ కీలక విషయాలు వెల్లడించారు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ప్రతి అంశంపై నేతలు స్పందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. ప్రజల అవసరాలను బట్టి వివిధ అంశాలపై స్పందిస్తామన్నారు. తనపై అక్రమంగా కుట్రపూరితంగా పెట్టిన కేసు అని, అది తన రాజకీయ జీవితంలో చీకటి రోజు అన్నారు. అది "జస్ట్ పాజ్ మాత్రమే" అన్నారు. ఇలాంటి కుట్రలను అధిగమిస్తామన్నారు. రాజకీయ కుటుంబం నుంచి, ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చామని కాబట్టి ప్రజా సమస్యలపై మాట్లాడుతూనే ఉంటామన్నారు.

**ఏడాదిలో అన్ని రంగాల్లో విఫలం..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది అవుతోందని, కానీ రేవంత్ రెడ్డి ప్రతి ప్రసంగంలో కేసీఆర్‌ను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉపయోగపడే వాటి గురించి మాత్రం ఆయన మాట్లాడటం లేదన్నారు. కాంట్రవర్సీ ప్రకటనల కంటే పరిపాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పెడుతూ రోడ్లపైకి తెచ్చిందన్నారు. హక్కులను సాధించుకోవడానికి తెలంగాణ ప్రజలు కేసీఆర్ చేపట్టిన దీక్షను స్ఫూర్తిగా తీసుకొని పోరాటాలు చేయాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటం తర్వాత శాంతియుతంగా జరిగిన పోరాటం దేశంలో ఏదైనా ఉందంటే అది కేసీఆర్ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ మహోద్యమమేనన్నారు. రాజ్యాంగపు హక్కులతోనే తెలంగాణ సాధించుకోవాలన్న సంకల్పంతో కేసీఆర్ తెలంగాణ సాధన కోసం ముందడుగు వేశారని వెల్లడించారు. రాజకీయ పంథాతో పాటు పోరాట పంథాను కూడా కొనసాగించాలంటే అది ఆమరణ నిరాహార దీక్ష ద్వారానే సాధ్యమని బలంగా విశ్వసించారని చెప్పారు. అందులో భాగంగానే 'కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో' అన్న నినాదంతో 2009 నవంబర్ 29న కేసీఆర్ దీక్ష చేపట్టారన్నారు. దీక్ష ప్రారంభించిన రోజు కేవలం తెలంగాణ ప్రజలకే కాకుండా దేశ ప్రజలకే స్ఫూర్తినిచ్చిన రోజు అన్నారు. తెలంగాణ ఉద్యమాన్నే కేసీఆర్ దీక్ష మలుపు తిప్పిందన్నారు. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారంకోసం, వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ బలోపేతానికి కఠిన నిర్ణయాలు

**ఐక్యతా లోపమే దెబ్బకొట్టింది**

**ఈవీఎంలపైనా పలు అనుమానాలు**

**ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఘాటు వ్యాఖ్యలు**

విశాలభారతి, నేషనల్ బ్యూరో:

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు.

"పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు.

**ఈవీఎంలపై అనుమానాలు..**

"సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్ వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు.

# ఆపరేషన్ తెలంగాణ..

తరువాయి భాగం

విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లోనూ 8 సీట్లు గెలిచారు. ఈ ఎన్నికల్లో కమలం పార్టీకి దాదాపు 37 శాతం ఓట్లు పడ్డాయి. కానీ ఆ తర్వాత పార్టీ పరిస్థితి డీలా పడింది. ఇందుకు కారణం లేకపోలేదు. పార్టీ చీఫ్‌గా ఉన్న కిషన్ రెడ్డి సరిగ్గా సమయం కేటాయించకపోవడం, నేతలంతా పాత కొత్త అంటూ రెండు వర్గాలుగా విడిపోవడంతో పార్టీకి మరింత డ్యామేజ్ జరిగింది. ప్రస్తుతం కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా బిజీబిజీగా ఉన్నారు. రాష్ట్రానికి ఎక్కువ సమయం కేటాయించడం లేదు. అయితే కొద్దిరోజులుగా పార్టీకి కొత్త ప్రెసిడెంట్‌ను నియమిస్తారని టాక్ వినిపించింది. కానీ నేతల మధ్య సఖ్యత లేకపోవడం.. రాష్ట్ర చీఫ్ పదవి ఎవరికి ఇవ్వాలో పార్టీ పెద్దలు కూడా ఓ అంచనాకు రాలేకపోయారు. ప్రస్తుతం మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ గెలుపుతో నేతల్లో మరోసారి ఆశలు చిగురించాయి. ముఖ్యంగా తెలంగాణ సరిహద్దు జిల్లాలోనూ బీజేపీ ఎమ్మెల్యేలు గెలవడంతో.. కాస్త కష్టపడితే పార్టీకి విజయం పక్కా అని అంచనా వేస్తున్నారట. ఇప్పటికే రాష్ట్రంలో రేవంత్ సర్కార్‌పై బీజేపీ నేతలు అటాక్ మొదలు పెట్టారు. ఓ వైపు బండి సంజయ్, మరోవైపు ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్ పోరాటం చేస్తున్నారు. హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ కూల్చివేతల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు ఆరు గ్యారెంటీల విషయంలోనూ కాంగ్రెస్ సర్కార్ తీరును ఎండగడుతున్నారు. ఇదే ఊపును కంటిన్యూ చేయాలని పార్టీ పెద్దలు సైతం వీరికి డైరెక్షన్ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రేపటి నుంచి కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ పోరుబాటకు సిద్ధమవుతోంది. వారం రోజుల పాటు నిరసనలు చేపట్టనుంది.

**స్థానిక సంస్థలు, జీహెచ్‌ఎంసీపై దృష్టి**

త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసి.. ఎన్నికల్లో సత్తా చాటేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు బీజేపీ నేతలు. ఈ నేపథ్యంలోనే స్థానికంగా బలమైన నాయకులను పార్టీలో చేర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే వచ్చే ఏడాదిలో జరగనున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ బీజేపీకి 40 కి పైగా కార్పొరేటర్లు గెలిచారు. వచ్చే ఎన్నికల్లోనూ అంతకుమించి సీట్లను గెలుచుకొని మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలన్న ప్లాన్‌లో బీజేపీ ఉన్నట్లు తెలుస్తోంది.

**నేతల మధ్య విభేదాలు..**

పార్టీలో నేతల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే రాష్ట్రంలో వెనకబడుతున్నామని, అదే పార్టీకి పెద్ద మైనస్ అని అధిష్టానం గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ విషయం మోడీ దృష్టికి కూడా వెళ్ళిందని, ఆ క్రమంలోనే పార్టీ ప్రజా ప్రతినిధులతో సమావేశమైనట్టు తెలుస్తోంది. కొంత కాలంగా పార్టీ కార్యకలాపాలతో అంటీ ముట్టనట్టుగా ఉంటున్న రాజాసింగ్ కూడా మోడీతో మీటింగ్‌కు హాజరవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంటే... అంతా విభేదాలు వీడి.. ఇక నుంచి కలిసి పనిచేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి పవర్ దిశగా పార్టీని సిద్ధం చేయమని చెప్పినట్టయిందని అంటున్నారు. మీటింగ్‌లో అందరి యోగక్షేమాలు అడిగిన మోడీ___ కలసి మెలసి పని చేయండని చెప్పారట. కష్టపడి పని చేయండి.. ఈసారి తెలంగాణలో మన ప్రభుత్వమే అధికారంలోకి రావాలని గట్టిగా చెప్పడంతో ఇక రాష్ట్ర పార్టీలో కదలిక వస్తుందని అనుకుంటున్నారట నాయకులు.



# కొత్త రూపంలో తెలంగాణ తల్లి..

తరువాయి భాగం

నియోజకవర్గంలోని అంబర్‌పేటలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని తయారు చేస్తుండగా.. అక్కడికి వెళ్లి విగ్రహ నిర్మాణ పనులను రేవంత్ రెడ్డి పరిశీలించారు. విగ్రహ తయారీ పనులపై శిల్పిని సీఎం అడిగి తెలుసుకున్నారు. విగ్రహం తుది మెరుగులపై శిల్పికి పలు సూచనలు కూడా చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుండగా.. డిసెంబర్ 9వ తేదీ వరకు కొనసాగించనున్నారు. అయితే.. డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది. ఇందులో భాగంగానే.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించనున్నారు.ఈ సందర్భంగా.. తెలంగాణ తల్లి విగ్రహానికి సంబంధించిన కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. విగ్రహరూపంపై తీవ్ర చర్చ నడుస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫొటోల్లోనూ.. తెలంగాణ తల్లి విగ్రహానికి ఎలాంటి కిరీటాలు లేకుండా.. సాధారణ మహిళగా కనిపిస్తోంది.



# సంక్రాంతికి రైతు భరోస

తరువాయి భాగం

సమీపంలోని రాంరెడ్డి గార్డెన్‌లో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... సంక్రాంతికి ఎకరాకు 7 వేల చొప్పున రైతు భరోసా వేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. మరోవైపు.. ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. వచ్చే నెలలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. మాజీ సీఎం కేసీఆర్.. 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా పేదలకు ఇవ్వలేదని మంత్రి ఆరోపించారు. 7 లక్షల కోట్లు అప్పు చేసి కాళేశ్వరం కడతా అని చెప్పి కూలిపోయే కాళేశ్వరం కట్టారంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. వచ్చే మూడేళ్లలో ప్రతి ఊరికి బీటీ రోడ్ వేస్తామన్నారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేపట్టనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వం వచ్చిన మూడో రోజు నుంచే బావబావమరిది ప్రజా ప్రభుత్వం పడిపోతుందంటూ మాట్లాడుతున్నారని కేటీఆర్, హరీష్ రావును ఉద్దేశించి.. తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

అలాగే.. మాజీ సీఎం కేసీఆర్ దీక్షా దివస్ మీద కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ నేతల హడావిడి చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదంటూ దీక్షా దివస్ గురించి సెటైర్లు వేశారు. గ్లూకోజులు, విటమిన్స్ తీసుకుంటూ చేసిన దీక్షకు కూడా ఇంత బిల్డప్ ఇస్తారా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ దీక్షలో ఏం తీసుకున్నారో గోనె ప్రకాష్ రావుని అడిగితే కుల్లంకుల్ల చెప్తాడు అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ది నకిలీ దీక్ష అని కామెంట్ చేశారు. బూస్ట్ తాగుతూ, సెలైన్లు, విటమిన్స్ తింటూ దీక్ష చేసి ఏదో పెద్ద త్యాగం చేసినట్టు సీన్ క్రియేట్ చేస్తున్నారని కోమటిరెడ్డి విమర్శించారు. కానిస్టేబుల్ కిష్టయ్యది, శ్రీకాంతా చారి లాంటి ఉద్యమకారులది నిజమైన త్యాగమని తెలిపారు. ఉద్యమం సమయంలో.. తాను నల్గొండ చౌరస్తాలో 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశానని గుర్తు చేశారు. కేసీఆర్‌లాగా ఎప్పుడు ప్రచారం చేసుకోలేదని.. మూడేళ్లు మంత్రి పదవి ఉండగానే రాజీనామా చేశానని వివరించారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

# లగచర్ల భూసేకరణ రద్దు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

రాష్ట్రంలో సంచలనంగా మారిన లగచర్ల భూ వివాదంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గిరిజనుల ఆందోళనలతో ప్రభుత్వం వెనక్కి తగ్గింది. లగచర్ల భూసేకరణ రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.

భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

వికారాబాద్ జిల్లా లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి గ్రామాల ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఆయా గ్రామాల్లో ఫార్మా కంపెనీ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకున్నట్లు ప్రకటించింది. ఫార్మా కాకుండా వేరే కంపెనీలు అయితే స్వచ్ఛందంగా భూములు ఇస్తామన్నా ప్రజలు చెప్పడంతో అక్కడ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో కొత్త నోటిఫికేషన్‌ను త్వరలో ప్రభుత్వం విడుదల చేయనుంది. టెక్స్‌టైల్ కంపెనీలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వననున్నట్లు తెలుస్తుంది. టెక్స్‌టైల్ కంపెనీ ఏర్పాటు చేస్తే.. ఇక్కడ పొల్యూషన్ ఉండదని ప్రభుత్వం భావించింది. అంతే కాకుండా స్థానిక యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్న ఆలోచనతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. భూసేకరణ చట్టం2013లోని సెక్షన్ 93 ప్రకారం లగచర్ల భూసేకరణను ఉపసంహరించుకుంటున్నట్లు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామాల్లో సర్వే అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడించారు.

లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈ నెల 11న వికారాబాద్ జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు ప్రజల అభిప్రాయ సేకరణ కోసం గ్రామానికి చేరుకోగా వారిపై స్థానిక రైతులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వెంకట్ రెడ్డి అనే ప్రత్యేక అధికారి తీవ్రంగా గాయపడ్డారు. అంతేకాకుండా, కలెక్టర్ సహా ఇతర అధికారుల వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయి. ఘటనపై రేవంత్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేయగా.. మొత్తం19 మంది రైతులను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేశారు.

# కవిత జైల్లో ఉన్నప్పడే కేటీఆర్ హ్యాపీ

తరువాయి భాగం

హరీష్‌రావు ఒక్కటి అయ్యారని చర్చ జరుగుతోందని మంత్రి తెలిపారు. జైలుకు పోవాలని కేటీఆర్‌కు ఉబలాటంగా ఉన్నట్లుందని... సరైన ఆధారాలు దొరికినప్పుడు జైలుకు పంపుతామన్నారు. సమయం వచ్చినప్పుడు జైలుకు కచ్చితంగా పోతావు కేటీఆర్... ఆధారాలు రాగానే కవిత జైలుకు వెళ్ళింది. కేటీఆర్ కూడా వెళ్తాడు. కేటీఆర్ మాత్రమే కాదు కవిత కేసీఆర్ కూడా జైలుకు వెళ్తారని తెలిపారు.

**ఫుడ్‌పాయిజన్ వెనుక ఆర్ఎస్పీ**

హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ ఘటనల్లో కుట్రకోణం దాగిఉందని, దీని వెనుక బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని మంత్రి ఆరోపించారు. ఆయన గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారని తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నారని అన్నారు. దళిత ఓటర్లను మళ్లించేందుకు ఆయనను ఓ పావుగా కేసీఆర్ వాడుకున్నారని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో హాస్టల్ భోజనాల్లో పురుగులే కాదు కప్పలు కూడా వచ్చాయన్నారు.



సంక్షేమ హాస్టళ్లను ఏనాడూ బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ప్రతి ఘటనపై విచారణ చేస్తామని, దోషులెవరో తేల్చుతామని మంత్రి స్పష్టం చేశారు.

**బాలిక మృతి బాధాకరం..**

సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చాక ఒక విద్యార్థిని చనిపోయిందని, అది కూడా బాధకరమని అన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం కల్పించినప్పటికీ దురదృష్టవశాత్తు చనిపోయిందని తెలిపారు. బాలిక మృతి విషయాన్ని బీఆర్ఎస్ తమ రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని ప్రయత్నిస్తోందని.. ఆమె మృతిపై రాజకీయాలు చేయడం తగదని సూచించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
30.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily
GENERAL NEWS



## మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

**సూర్యాపేట, విశాల భారతి**

భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటిన ఇచ్చిన తీర్పును నిరసిస్తూ డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే మాలల సింహ గర్జనను జయప్రదం చేయాలని మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ వీర్జాల వేణు బలరాం, ఉద్యోగుల సంఘాల జిల్లా కన్వీనర్ చింతపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని మాలల పట్ల తప్పుడు ప్రచారాన్ని తిప్పుకొట్టడం కోసం మాలల సింహగర్జన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పటి నుండి ఇప్పటివరకు ఎవరు లబ్ధి పొందారో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం మొదలు పెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని 2014 నుండి నేటి వరకు గురుకులాలు, ఓవర్సీస్, విద్యారంగలలో లబ్ధి పొందిన మాల మాదిగ ఉపకులాల వారిగా లెక్కలతో ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని తెలిపారు. మాలలంతా ఏకమై మరో ఉద్యమానికి నాంది పలకాలని రాజ్యంగ హక్కుల పరిరక్షణకై ఏకం కావాలని డిసెంబర్ 1న జరిగే హలో మాల చలో హైదరాబాద్ మాలల అస్తిత్వ ఆత్మ గౌరవ పోరాటానికి హైదరాబాదులో జరిగే పరేడ్ గ్రౌండ్స్ లో మాలల సింహగర్జన సభను ఉద్యోగులు, విద్యార్థులు, కర్షకులు, కార్మికులు, మహిళలు, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు లక్షలాదిగా తరలివచ్చిన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కో కన్వీనర్ జంగం కర్ణాకర్, కట్టా సైదులు జిల్లా కో కన్వీనర్, కట్ల మురళి జిల్లా కో కన్వీనర్, అశోదా రవి జిల్లా కో కన్వీనర్, గాలి వికాస్ సూర్యాపేట మండల కన్వీనర్, టీం జిల్లా కో కన్వీనర్ లు నామా నాగయ్య, అనుములపురి జానకిరాములు, అనుములపురి భద్రాచలం, యడ్ల ముక్కంటి, బొల్లెద్దు ధశరధ, సంపత్, సాయి, శబరి, భీమ్ తదితరులు పాల్గొన్నారు.

### కానిస్టేబుల్ కిషోర్ కి ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పీ

**పినపాక, విశాలభారతి:**

లోక్ అదాలత్ కేసుల్లో అత్యధిక కేసులు రాజీ చేసినందుకుగాను ఏడూళ్ల బయ్యారం పిఎస్ కోర్టు కానిస్టేబుల్ కిషోర్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపర్డెంట్ పోలీస్ ఆఫీసరైన ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందించారు. కానిస్టేబుల్ కిషోర్ ని డి.ఎస్.పి రవీందర్ రెడ్డి సీఐ వెంకటేశ్వర్లు ఎస్సై రాజ్ కుమార్, ప్రజా ప్రతినిధులు అభినందించారు.



## ఎర్ర జెండా పోరాటంతో ప్రభుత్వం ఫార్మా కంపెనీని వెనక్కి తీసుకుంది

- రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు ఏడవ గ్యారంటీని వెంటనే అమలు చేయాలి
- ఎన్నికల హామీలు అమలు చేయకపోతే ఎర్ర జెండా చూస్తూ ఊరుకోదు
- ఎర్ర జెండా రోజులు మళ్లీ వచ్చాయి
- సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన భారీ బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**సూర్యాపేట, విశాల భారతి**



ఎర్ర జెండా పోరాటాల ఫలితంగా రేవంత్ ప్రభుత్వం భూ సేకరణను లగచర్ల లో వెనక్కి తీసుకుంటూ నోటిఫికేషన్ ఇచ్చిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభల సందర్భంగా గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లగచర్ల గ్రామంలో గిరిజన రైతుల భూములను ఫార్మా కంపెనీల కోసం బలవంతంగా తీసుకోవడానికి వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాటం చేశారని, ఆ పోరాటాలను అంచివేస్తూ దొరికిన వారిని దొరికినట్లు అక్రమంగా అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన సందర్భంగా ఎర్ర జెండా పార్టీలు కదిలి ఆ గ్రామాలలో పర్యటించాయని ప్రభుత్వం వామపక్ష పార్టీలకు అనుమతి ఇవ్వాలని కోరామని అనుమతి ఇవ్వకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని చేసిన హెచ్చరికల మూలంగా ప్రభుత్వం లగచర్లలో వామపక్ష పార్టీల పర్యటనకు అనుమతి ఇచ్చిందన్నారు. పర్యటన సందర్భంగా అనేక విషయాలను గిరిజన రైతుల నుండి తెలుసుకొని అక్కడి సమస్యలను ముఖ్యమంత్రి కలిసి వివరించామని అన్నారు. ఎర్రజెండా పోరాటం మూలంగా ప్రభుత్వం ఫార్మా కంపెనీని వెనక్కి తీసుకోవడం ఎర్రజెండా పార్టీల పోరాటాల ఫలితంగానే అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో స్వేచ్ఛ ఉంటుందని సచివాలయానికి ఉన్నగేట్లను తొలగించారని రాష్ట్ర ప్రజలకు ఏడవ గ్యారెంటీ అయినా స్వేచ్ఛను ప్రజలకు అందిస్తారని చెప్పినేడు మాత్రం కెసిఆర్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తుందని ఆరోపించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. అంబానీ, ఆదాని ని లకు రాయితీలు ఇస్తూ పేదలపై అనేక భారాలు మోపుతున్నారని విమర్శించారు. లాభాలలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజలపై ధరల భారం పడుతుందన్నారు. మహిళలకు రక్షణ కరువైందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు మహిళలు పట్ట పగలు కూడా నడిచే పరిస్థితి లేదన్నారు. మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు, లైంగిక వేధింపులను నివారించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. మూడవ జిల్లా మహాసభ సందర్భంగా మూడు పెద్ద జెండాలను ప్రదర్శన ముందు ఉంచారు. ఈ సందర్భంగా సూర్యాపేట మండలం ఇమాంపేట గ్రామానికి చెందిన పది కుటుంబాలు వివిధ పార్టీలకు రాజీనామా చేసి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సమక్షంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాల్లో చేరారు. వారికి ఆయన జండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవిత దితరులు పాల్గొన్నారు.



## దీక్ష దివస్ కార్యక్రమానికి బైక్ ర్యాలీతో బిఆర్ఎస్ఎస్ నాయకులు

- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన పల్లా సుందర్ రాంరెడ్డి

**దేవరుప్పల విశాల భారతి**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం 15 ఏళ్ల క్రితం సరిగ్గా ఇదే రోజు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు శ్రీకారం చుట్టారు. ఈ విషయాన్ని గుర్తు చేసుకుంటూ బిఆర్ఎస్ ఏట నవంబర్ 29 న దీక్షా దివాస్ నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామం నుండి జనగామ జిల్లా కేంద్రంలోని దీక్షా దివస్ కు బయలుదేరిన దేవరుప్పుల మండల బిఆర్ఎస్ మండల శ్రేణుల భారీ బైక్ ర్యాలీని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





## వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం పూజలు

**భీమదేవరపల్లి విశాల భారతి**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్త కొండలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో కార్తీక మాసంలోని మాస శివరాత్రి సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేసి, కోడేమొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పదిలక్షల రూపాయలతో పురాతన వీరభద్ర స్వామి ఆలయానికి కొండపైకి ఎక్కుటకు మెట్ల మార్గానికి శంకుస్థాపన చేశారు. అలాగే నూతనంగా నిర్మించిన పల్లె దావాఖానను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ఇవ్వాలనే దృఢ సంకల్పంతో సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ ఏర్పడేదా అనే విషయమై దీక్ష దివాస్ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్ కాకుండా చూడడానికి ఫుడ్ సేఫ్టీ కమిటీ వేశామని తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పట్ల రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కృతజ్ఞతతో ఉండాలన్నారు. తెలంగాణ సాధించడం కోసం ఎంతోమంది ప్రాణాలు బలిదానం చేశారని, రాష్ట్ర ఏర్పాటు తెలంగాణ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య యుతంగా పార్లమెంటులో ఆనాడు తెలంగాణ బిల్లు పెడితే తలుపులు మూసి తల్లిని చంపి బిడ్డను ఎత్తుకుపోయారని ప్రధాని మాట్లాడడం పట్ల చీము నెత్తురు ఉన్న బిజెపి నేతలు ఎందుకు మాట్లాడటం లేదో జవాబు చెప్పాలన్నారు. తెలంగాణ ఏర్పాటు ఇక్కడి ప్రజల ఆకాంక్ష అని ప్రధానితో సమావేశమైన తెలంగాణ ఎంపీలు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో వరదలు వచ్చి 10 వేల కోట్ల తీవ్ర నష్టం వాటిలితే కేంద్రం నుంచి ముష్టి 400 కోట్లు ఇచ్చారని మండి పడ్డారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్ లో వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు.



## రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం చేయండి

**సూర్యాపేట, విశాల భారతి**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్ గురుకులాలలో వరుస ఘటనలపై ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పి.డి.ఎస్.యు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపగాని రవి పి డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలు, విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే వామపక్ష విద్యార్థి సంఘాలు, రివ్యూ సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష చేయాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని వామపక్ష విద్యార్థి సంఘాలు కోరారు. రాష్ట్రంలో వరుస ఘటనలు జరిగిన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని నారయణ పేట జిల్లాలో ఘటన జరగిన వెంటనే డిఇఓ ను సస్పెండ్ చేసి వనపర్తి డిఈఓగా నియమించారని కఠిన చర్యలు తీసుకోలేదని, మధ్యాహ్న భోజనానికి ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న నిధులు సరిపోవడం లేదని తెలిపారు. తక్షణమే నిధులు పెంచి ఇవ్వాలని, సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో ప్రధానంగా ట్రైబల్ వెల్ఫేర్ ఆసిసి ద్వారా నాసిరకం నరుకులు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. జిసిసి పై విచారణ జరిపించాలని కోరుతున్నామని, అలాగే సరుకులు సరఫరాలో నిర్లక్ష్యం చేస్తున్న జిసిసి మేనేజర్స్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన మెస్, కాస్మోటిక్ బిల్లులను తక్షణమే విడుదల చేయడం లేదని ,డైలీవేజ్ వర్కర్లు ను ప్రభుత్వం వారి జీతాలు కూడా విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఆర్.ఓ. ప్లాంట్స్ అన్ని రిపేర్లలో ఉన్నాయని, వాటిని రిపేర్లు చేయాలని డిమాండ్ చేశారు.నాసిరకం భోజనం, సిబ్బంది లేకపోవడంతో తీవ్ర, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ఈ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. నవంబర్ 30న రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్ కోసం వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిస్తున్నాయని, ఈ బంద్ విద్యార్థులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, పి.డి.ఎస్.యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, శ్రీకాంత్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీ పాపం బీఆర్ఎస్‌దే

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**




ప్రజాందోళనలకు కారణమైన నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతుల విషయమై బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య పరస్పర ఆరోపణల పర్వం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఇథనాల్ కంపెనీకి సంబంధించిన కీలక విషయాలను రాష్ట్ర ప్రభుత్వం వెలుగులోకి తీసుకొచ్చింది. గత ప్రభుత్వ హయాంలో ఇథనాల్ పరిశ్రమకు ఇచ్చిన అనుమతుల వివరాలను రాష్ట్రప్రభుత్వం బయటపెట్టింది. ఇథనాల్ కంపెనీకి బీఆర్ఎస్ హయాంలోనే అనుమతులు ఇచ్చారని సంబంధిత దస్త్రాలను విడుదల చేసింది. ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఇచ్చి ప్రజలను మోసం చేశారని తెలిపింది. తలసాని కుమారుడి కోసమే ఈ అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వం ఫ్యూయల్ ఇథనాల్‌కు మాత్రమే అనుమతి ఇస్తే, వాటిని గత ప్రభుత్వం పట్టించుకోకుండా తుంగలో తొక్కినట్లు పేర్కొంది. పర్యావరణ శాఖ అనుమతులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉల్లంఘించి, నిబంధనలు పాటించలేదని వివరించింది. ఇథనాల్, ఎక్స్‌ట్రా న్యూటల్ ఆల్కహాల్, ఇండస్ట్రియల్ స్పిరిట్స్, అబ్జల్యూట్ ఆల్కహాల్‌కు అనుమతులు ఇచ్చిందని తెలిపింది. ఫ్యూయల్ ఇథనాల్ సాకుతో కంపెనీకి అనుకూలంగా అనుమతులు ఇచ్చినట్లు తెలంగాణ ప్రభుత్వం వివరించింది. మినహాయింపు కోసం ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా కంపెనీ అడ్డదారులు అనుసరించిందని తెలిపింది. కంపెనీ స్వీయ ధ్రువీకరణ ఆధారంగా మినహాయింపు ఇచ్చారని పేర్కొంది. కేంద్రం ఇచ్చిన పర్యావరణ అనుమతి ప్రకారం స్థానిక సంస్థల ఎన్‌వోసీ తప్పనిసరిగా తీసుకోవాలని, కానీ అలాంటిదేమీ లేకుండా పీఎంకే డిస్టిలేషన్స్ కాంపౌండ్ వాల్ నిర్మించిందని తెలిపింది.

**కేబినెట్ ఆమోదం లేకుండానే అనుమతులు**

బీఆర్ఎస్ ప్రభుత్వ అండతో పీఎంకే డిస్టిలేషన్స్ నిబంధనలు ఉల్లంఘించిందని వివరించింది. 2022 అక్టోబర్ 22న 600 లక్షల లీటర్ల ఇథనాల్, ఇతర ఉత్పత్తుల కోసం గత ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇండెట్ జారీచేసిందని వివరించారు. గత ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గ ఆమోదం లేకుండానే అత్యవసరం పేరిట ఆదేశాలు జారీ చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం వాటికి సంబంధించిన దస్త్రాలను బయటపెట్టింది. 2022 డిసెంబర్‌లో ఈ నిర్ణయాన్ని ర్యాటిఫై చేసిందని తెలిపింది. 2023 ఫిబ్రవరి 24న కేంద్రం ఫ్యూయల్ ఇథనాల్‌కు అనుమతిచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడించింది. 2023 జూన్ 15న నీటి కేటాయింపులు, 2023 డిసెంబర్ 7కు ముందే టీఎస్ఐపాస్ ద్వారా అనుమతులు ఇచ్చిందని తెలిపింది. ఇథనాల్ కంపెనీ తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబానికి సంబంధించిందే అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇథనాల్ కంపెనీకి సంబంధించి అనుమతులు ఇచ్చినప్పుడు మాజీ మంత్రి తలసాని కుమారుడు తలసాని సాయి కిరణ్ డైరెక్టర్‌గా ఉన్నట్లు మంత్రి సీతక్క ఆరోపించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శనివారం,
30.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



### నాణ్యమైన మద్దతు ధర పొందండి



అనంతగిరి, విశాలభారతి:

రైతులు నాణ్యమైన మద్దతు ధర పొందాలని అనంతగిరి మండల తహసీల్దార్ హిమబిందు అన్నారు. ఈరోజు మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలోని సాంబమసూరరైతుల ధాన్యాన్ని పరిశీలించి ఆమె మాట్లాడారు రైతులు తమ ధాన్యాన్ని ఎండ బెట్టి తూరపాల పోసి సహకరించాలని అన్నారు. వాయిలసింగవరం గ్రామంలోని సాంబమసూర వరి ధాన్యాన్ని అమీనాబాద్ ఐకేపి సెంటర్ క్రింద కొనుగోలు చేయనున్నట్లు ఆమె తెలిపారు.



## అంగరంగ వైభవంగా అయ్యప్ప పడిపూజ

ఆమనగల్లు, విశాలభారతి :

అమనగల్లు మండల కేంద్రంలోని అయ్యప్ప కొండ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. పాపిశెట్టి శ్వేత రాము ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.పడిపూజ సందర్భంగా స్వామి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకం చేశారు. పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. పూజ సమయంలో ఆలయం స్వామియే శరణం అయ్యప్ప నినాదాలతో దద్దరిల్లింది పూజా కార్యక్రమంలో భాగంగా గురుస్వాములు పాడిన అయ్యప్ప గీతాలతో ఆలయ ప్రాగణం భక్తిభావంతో పొంగిపొర్లింది. స్వామివారి పల్లకిసేవ, స్వాముల నృత్యాలు కన్నుల పండగలా జరిగాయి. ఈ పడిపూజకు అయ్యప్పస్వామి భక్తులు కుటుంబ సమేతంగా తరలిరావడం తో పూర్తిగా నిండిపోయింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల, నాయకులు హాజరై పూజలు నిర్వహించారు.



## కోనోకార్పస్ చెట్లను తొలగించాలని వినతి

ఆమనగల్లు, విశాలభారతి :

పర్యావరణ, అనారోగ్య సమస్యలకు కారణమైన కోనోకార్పస్ చెట్లను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కడ్తాల్ మండలంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ఈ విషయంపై తహశీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాతలు స్పందించి చెట్లను నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, హనుమనాయక్, నరేష్ నాయక్, రాజేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జహంగీర్ అలీ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నేత రాంభూపాల్ రెడ్డి

కల్వకుర్తి,విశాల భారతి

కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ యాదవ్ ఇటీవలే ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి శుక్రవారం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని తెలిపారు.భవిష్యత్తులో పిల్లల భవిష్యత్తు కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. గుర్రాల రాంభూపాల్ రెడ్డి వెంట బండెల రామచంద్రారెడ్డి, పురం శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేష్ యాదవ్, నరేష్ చారి, సురేందర్, బాబీ దేవ్, దామోదర్, మహేష్, అంజి, శివకృష్ణ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## జంపాల యాకయ్య భౌతిక దేహానికి పెద్ది కృష్ణమూర్తి నివాళులు

- ఆర్థిక సాయం అందజేత

దేవరుప్పల, విశాల భారతి

దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపాల యాకయ్య అనారోగ్యంతో మరణించగా దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసారు. వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెన్నూరు రాంబాబు, నాయకులు పెద్ది శ్రీను, చిరునాగు ఐలయ్య, కౌడగాని సోమ నరసయ్య, పంతం రవి, మాసంపల్లి మహేందర్, రంగు శ్రీను, పెద్ది రమేష్ ,కాసాని యాదగిరి, ఇంగే బిక్షం ,గుమ్మడిపల్లి యాదగిరి, హసనాల కౌరాజి, బూడిది వీరయ్య, బూడిది రాములు, సుడిగాలి అంజయ్య, కావటి కొమురయ్య, మైనాల అశోక్, ఎండి యాకూబ్ పాషా, ఇంగే నాగేష్, పెద్ది ఎల్లా గౌడ్, అప్పిడి నరసింహారెడ్డి, గుమ్మడివెల్లి శ్రీనివాస్, భాషపాక భాస్కర్, కాడబోయిన విక్రమ్, బాష్పాక ఎల్లయ్య, ఈరెంటి యాదగిరి, మాసంపల్లి భాస్కర్, కందుల కిట్టయ్య, బుడిది సోమయ్య, అడ్డూరి వెంకన్న, పంగ కృష్ణ, గువ్వల ఎల్లయ్య, జేరిపోతుల కిష్టయ్య ,యూత్ అధ్యక్షుడు సుడిగాల నరేష్, పెద్ది భాను, పెద్ది రేవన్, పెద్ది రంజిత్, కత్తుల పవన్, పెద్ది సందీప్, బెజగం సురేష్, ఇంగా అనిల్, గువ్వల శ్యామ్, బత్తేపు అనిల్, తదితరులున్నారు.

## నిజామాబాద్ రూరల్ ప్రాంతానికి వరాలజల్లు కురిపించిన మంత్రి

- 30 కోట్ల రూపాయలతో రోడ్లకు శంకు స్థాపన చేసిన మంత్రి
- నిజామాబాద్ రూరల్ ప్రాంత అభివృద్ధికి వచ్చే బడ్జెట్లో 250 కోట్ల కేటాయిస్తం-కోమటిరెడ్డి వెంకటరెడ్డి



ధర్పల్లి, విశాల భారతి:

ధర్పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు, సినీ ఆటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డబుల్ రోడ్డు పనులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి 8 కోట్ల రూపాయల డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్పల్లి మండల కేంద్రానికి విచ్చేసిన మంత్రిని పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం పాత గురడి రెడ్డి సంఘంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. మొట్టమొదటిసారి ధర్పల్లి మండల కేంద్రానికి వచ్చిన మంత్రికి ధర్పల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు శాలువ కప్పి,గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు భవనాలు, సినిమా ఆటోగ్రఫీ మంత్రి తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తమ నియోజకవర్గ అభివృద్ధికి 250 కోట్లు రూపాయల నిధులు ఇవ్వాలని, తద్వారా నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని మంత్రిని కోరారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి డాక్టర్ గా సేవలందించిన ఒక మంచి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నందుకు ప్రజలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. రూరల్ ప్రాంత అభివృద్ధికి ఎమ్మెల్యే కోరిక మేరకు 250 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సోనియా గాంధీ పుట్టిన రోజు వరకు ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభిస్తామని, సొంత స్థలం ఉన్నవారికి ఐదు లక్షలు రూపాయలు విడుదల చేస్తామని ఆయన తెలిపారు.నేడు ఇందల్వాయి ధర్పల్లి మండలాలకు 30 కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్. ఆర్.భూపతిరెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహార్ బిన్ హంధాన్, ఐసిడిఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- బాల్కొండ మండలం కాంగ్రెస్ నాయకులు

బాల్కొండ,విశాలభారతి

ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులైన పిసిసి అధ్యక్షుడు మహేష్ కూమార్ గౌడ్,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,టీజీఎండిసి చైర్మన్ అనిల్ ఈరవత్రిలపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బాల్కొండ మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్మూర్ నియోజకవర్గంలో పది సంవత్సరాలు నీకు అధికారం కట్టబెడితే అక్కడున్న అణగారిన వర్గాలపై ఎలాంటి దాడులకు పాల్పడవో ఈ సమాజానికి తెలుసు కాబట్టే అసెంబ్లీ ఎన్నికల్లో అందురు ఏకమై ఓడించిన సంగతి తెలిసిందేనని అన్నారు.కాంగ్రెస్ నాయకుడు మహేష్ కూమార్ గౌడ్ నీలాగా కబ్జాలు,మర్డర్లు, రౌడీయిజం చేసి ఎమ్మెల్సీ, పిసిసి కాలేదని తెలిపారు.బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారం ఉన్న లేకున్నా అనునిత్యం రైతు సంక్షేమం,ప్రజల సంక్షేమమే అంటూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా నిలిచారు.అలాంటి నాయకుడి కాలు చిటికిన వేలు తాకడానికి కూడా పనికి రావాని అన్నారు.మాజీ ప్రభుత్వ విప్ అనిల్ ఈరవత్రి ఒక దశబ్ద కాలం ప్రతిపక్షంలో ఉంటూ ప్రజల పక్షం నుండి వచ్చిన నాయకుడు నీలాగా అధికార దుర్వినియోగం చేసి మాల్ గోల్మాల్ చేసి, ఆర్మూర్ లో ఎవరు లేఅవుట్లు వేసిన యజమానులను భయపెట్టి భూమిని గుంజుకున్న నువ్వు మా నాయకులపై మాట్లాడే నైతిక హక్కు నీకు ఎక్కడిదని ప్రశ్నించారు.ఖబర్దార్ బిడ్డ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు లేకుంటే ఆర్మూర్ నుండి తరిమి కొడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి,బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండాల వెంకటేష్ గౌడ్,కిసాన్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాధర్, జాబు మహేష్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జెడి రవి, ఇమ్రాన్,బాల్కొండ మండల శాఖ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తౌటు అరవింద్, నాయకులు మల్లేష్,రియాజ్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ను గద్దె దించేందుకు మరో దీక్ష దివస్ చేపట్టాలి

ఆమనగల్లు, విశాలభారతి :

రాష్ట్రంలో పాలనను భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు మరో దీక్ష దివస్ చేపట్టాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం కడ్తాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్ష దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం బీఆర్ఎస్ జండాను ఆవిష్కరించారు.



## మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు మానుకోవాలి

- జీవన్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- 6 గ్యారంటీలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

ఆర్మూర్, విశాల భారతి

నందిపేట్ మండల కేంద్రంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశానుసరం నందిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంద మహిపాల్ మాట్లాడుతూ ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారు అని తెలిపారు. ఉచిత బస్సు ఉచిత కరెంటు 500 రూపాయలకే సిలిండరు ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పొడగింపు రైతులకు రెండు లక్షల రుణమాఫీ మహిళలకు వడ్డీ లేని రుణాలు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ నిరుద్యోగులకు ఇప్పటివరకు కూడా 97 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్ర తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పైన గురువారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేసిన అసత్యపూరిత ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నందిపేట్ మండల ప్రజలు తీవ్రంగా ఖండించారు. మహేష్ కుమార్ గౌడ్ పైన చేసిన నిరాధార వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పాలని జీవన్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఆర్మూర్ ప్రాంత ప్రజలకు జిల్లా ప్రజలకు అందరికీ తెలుసు ఎవరు కమిసన్లు తీసుకుంటారో? ఎవరు అరాచకాలకు పాల్పడ్డారో ప్రజలకు తెలుసుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షులు యూసుఫ్, దేవదాస్ గౌడ్, జమీల్ ,దమ్మాయి శ్రీనివాస్, తిమ్మల పోశెట్టి, లక్ష్మణ్ గౌడ్, అశోక్ గౌడ్ ,గోజ్జి రాజేందర్, యువజన కాంగ్రెస్ ఆర్మూర్ అసెంబ్లీ అభ్యర్థి బైండ్ల ప్రశాంత్, పిరాజ్ నాగరాజ్ ,గుండు హరీష్, బలగం దశరథ్, మగ్గిడి శీను, జనగామ శ్రీనివాస్ గౌడ్ ,ఐలాపూర్ రాజు ,గంగయ్య, మేకల గంగాధర్, మన్నేసాగర్ ,కంఠం చిన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేయాలని వినతి

ఆర్మూర్ విశాల భారతి

నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ లో శుక్రవారం రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా సమీక్ష సమావేశంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్ నుండి ఆర్మూర్ వరకు విస్తరించిన నేషనల్ హైవే 4 వై లైన్ రోడ్డు దాస్ నగర్ నుండి చిన్నపూర్ గండి వరకు, రామచంద్ర పల్లి నుండి మునిపల్లి వరకు, అంకపూర్ నుండి ఆర్మూర్ లోని ఆలూర్ బై పాస్ వరకు పూర్తి కావడం లేదు అని ప్రస్తావిస్తూ తొందరగా పూర్తి చేయాలని మంత్రికి విన్నవించడం జరిగింది. దీనికి మంత్రి స్పందిస్తూ తొందరలోనే పూర్తి చేపిస్తానని హామీ ఇస్తూ అధికారులకు చెప్పడం జరిగిందని తెలిపారు.



## జర్నలిస్టులపై పెట్టిన ఎస్సీ ఎస్టీ కేసు కొట్టివేత

**మణుగూరు, విశాలభారతి:**

ఎస్సీ ఎస్టీ కేసులో మణుగూరుకు పట్టణానికి చెందిన విలేకరులపై 2019 లో నమోదైన కేసును కొట్టివేస్తూ ఖమ్మం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్ట్, డిస్టిక్ సెషన్ న్యాయమూర్తి దేవినేని రాం ప్రసాదరావు శుక్రవారం తీర్పును వెల్లడించారు. గతంలో అశ్వాపురం పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా పనిచేసిన గూగులోతు మంగీలాల్ ఫిర్యాదు మేరకు 2019 లో విలేకరులు మాచర్ల శ్రీనివాస్, లింగ శ్రీనివాస్, మారాసు సుధీర్ పై మణుగూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదయింది. విచారణ అనంతరం జర్నలిస్టులపై నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును కొట్టివేస్తూ శుక్రవారం అనగా 29.11.2024 ఖమ్మం ఎస్సీ ఎస్టీ స్పెషల్ కోర్ట్, డిస్టిక్ సెషన్ న్యాయమూర్తి దేవినేని రాంప్రసాదరావు తీర్పునిచ్చారు. కేసులో సరైన సాక్షాధారాలు నిరూపణ కానందున కేసు కొట్టివేస్తున్నట్లు తీర్పు వెల్లడించినారు. విలేకరుల తరఫున న్యాయవాదులుగా తేలూరి వెంకటేశ్వర రావు, మిరియాల సైదేశ్వర రావు బలమైన వాదనలు వినిపించి కేసును గెలిపించడంలో కీలక పాత్ర పోషించారు.

## ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయండి

- **రెండు కోట్ల 22 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**వాజేడు, విశాలభారతి:**



మండలంలో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు నేడు జరిగే పర్యటన విజయవంతం చేయాలని ములుగు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల పూడి విక్రాంత్ అన్నారు. వాజేడు మండలానికి రెండు కోట్ల 22 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం జరిగిందని వాటి నిర్మాణ పనుల శంకుస్థాపన కోసం భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు పర్యటించడం జరుగుతుంది. గుమ్మడిదొడ్డి గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన వాజేడు మండల కేంద్రంలో సిసి రోడ్డు మరియు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ. జగన్నాపురం గ్రామంలోని అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పూనెం రమేష్ ని కోర్టులో హాజరు పరచాలి

- **ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య**

**నూతనకల్ విశాలభారతి:**



సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య ఒక ప్రకటనలు తెలిపారు.నిన్న సాయంత్రం ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పూనెం రమేష్ ను పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారని ఇప్పటి వరకు రమేష్ ఆచూకీని పోలీసులు ప్రకటించకపోవడంతో కుటుంబ సభ్యులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పోలీసులు అనుసరిస్తున్న వైఖరి రమేష్ కు ప్రమాదాన్ని తలపెట్టేందుకు పూనుకుంటారని అనుమానించాల్సి వస్తుందన్నారు. ఇది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని విమర్శించారు. పూనెం రమేష్ దశాబ్దాలుగా ఆదివాసి,పేద ప్రజల పక్షాన పోడు భూముల రక్షణకై పోరాడటమే, వారికి అండగా ఉద్యమించడమే నేరమా? అని ప్రశ్నించారు. ప్రజల కోసం అను నిత్యం పోరాడుతున్న రమేష్ ను ఎలాంటి చిత్రహింసలకు గురి చేయకుండా,ప్రాణహాని తలపెట్టకుండా,తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఆకునూరు విద్యార్థులను అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సైదాపూర్, విశాల భారతి**



మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు పొడిశెట్టి సంజన, రాయిశెట్టి రాహుల్, పెద్ది సాత్వికలు రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలకు ఎంపికకాగా వారిని రాష్ట్ర రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. ముగ్గురు విద్యార్థులను శాలువాలతో సన్మానించారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బొట్ల రామ స్వామి ఉపాధ్యాయులు హన్మండ్ల భాస్కర్ బైరి సుధాకర్ వ్యాయామ ఉపాధ్యాయురాలు గిరుమల్ల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మించాలని వినతి

**ఆమనగల్లు, విశాలభారతి :**



ఆమనగల్లు మున్సిపాలిటీ పదకొండు వార్డులో ఎస్సీల స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మించాలని శుక్రవారం కమిషనర్ వసంతకు, ఛైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్ యాదమ్మ శ్రీశైలం యాదవ్ విజ్ఞప్తి చేశారు. గోడ నిర్మాణానికి మూడేళ్ల క్రితం రూ.15 లక్షలు కేటాయించి టెండర్ వేశారని నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. గోడ నిర్మాణానికి మరో రూ.10 లక్షలు అదనంగా కేటాయించి నిర్మాణం పూర్తి చేయాలని కోరారు.

## జాతీయ రహదారిపై కారు ఢీకొని వ్యక్తి మృతి

**అనంతగిరి, విశాలభారతి:**

కోదాడ టూ ఖమ్మం జాతీయ రహదారిపై కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో చోటు చేసుకుంది.ఏఎస్సై లింగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోనీ శాంతి నగర్ గ్రామ శివారులో గల శ్రీ వెంకటరమణ రైస్ మిల్ వద్ద లక్కవరం గ్రామానికి చెందిన పనితీ ఏలేసు (65) రోడ్డు దాటుతుండగా కోదాడ నుండి ఖమ్మం వెళ్తున్న కారు ఢీకొని పనితీ ఏలేసు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.మృతుడు కు భార్య,కొడుకు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుడు కొడుకు తిరుపతి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై లింగా రెడ్డి తెలిపారు.

# ఉద్యమ చరిత్రపై చెరిగిపోని సంతకం కేసీఆర్

- **స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజు**
- **ఉద్యమ క్షణాలతో తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదాం**
- **మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా దీక్ష దివస్**

**మేడిపల్లి,విశాలభారతి:**



భారత రాష్ట్ర సమితి పిలుపు మేరకు మేడ్చల్ జిల్లా దుండిగల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇంచార్జ్ స్వామి గౌడ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు అధ్యక్షతన దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించినందునే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పదేండ్లపాటు ఆయన పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించి ఆదర్శంగా తీర్చిదిద్దారని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భంగా ఉద్యమ క్షణాలను నెమరేసుకొని మరోమారు తెలంగాణ ఉజ్వల భవిష్యత్తుకై పునరంకితమవుదామని పిలుపిచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే కాంగ్రెస్ నాయకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చామకుర మల్లారెడ్డి,కేపీ వివేకానంద్, మాధవరం కృష్ణారావు,బండారి లక్ష్మారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కవెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి,నందికంటి శ్రీధర్,జహంగీర్ పాషా, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ కొల్తూరిమహేష్, నాయకులు లేతకుల రఘుపతి రెడ్డి, పీర్జాదిగూడ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి,మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, నిర్మల,ప్రభు,సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతును రాజు చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- **అనంతగిరి పిఎసిఎస్ చైర్మన్ డేగ బాబు**

**అనంతగిరి, విశాలభారతి:**

రైతును రాజును చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అనంతగిరి పిఏసిఎస్ చైర్మన్ డేగ బాబు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో భాగంగా రైతే రాజు రైతు పండుగను మండల కేంద్రంలోని పిఏసిఎస్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఉత్తంకుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం చైర్మన్ డేగ బాబు మాట్లాడుతూ ఒకే సంవత్సరంలో రైతు రుణమాఫీ తో పాటు,రైతు భరోసా ఇచ్చి దేశంలో ఎక్కడా ఎవరూ చేయలేని సాహసం కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యం అయిందని,రైతు కళ్ళలో ఆనందం నింపడానికి,రైతులు సంక్షేమం కోసం,రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. దేశ చరిత్రలో ఏకకాలంలో రెండవసారి రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి,నేడు రైతు బిడ్డ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు అండగా రుణమాఫీ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు సత్యనారాయణ,కరిష దాసు,శాసయ్య,నాయకులు ముత్తినేనీ కోటేశ్వరరావు,డేగ కొండయ్య,మాదాసు రాంబాబు, సత్యానంద్,అప్పారావు,రైతులునరసయ్య,అంజయ్య కోటేశ్వరరావు, అంతయ్య, లక్ష్మీనారాయణ, వెంకన్న,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## సికిల్ సెల్ అనేది వంశపారంపర్యంగా వచ్చే వ్యాధి

- **0-18 సంవత్సరాల ప్రజలందరికీ ఈ పరీక్ష తప్పనిసరి**
- **డాక్టర్ దుర్గాభవాని**

**పినపాక, విశాలభారతి:**

మండల పరిధిలోగల ఎల్లిరెడ్డిపల్లి, మినీ గురుకులం పాఠశాలలో శుక్రవారం నాడు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గా భవాని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. విద్యార్థులందరూ ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు చలికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. అనారోగ్య సమస్యలు ఉంటే వార్డెన్ సహాయంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని సూచించారు. ఫుడ్ పాయిజన్ కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. మానవ శరీరంలోని రక్తంలో ఏర్పడే అపసవ్యతగా సికిల్ సెల్ అంటారని ఇది వంశపారంపర్యంగా వచ్చేవ్యాధి అని ఆమె తెలిపారు. అనంతరం మండల పరిధిలోని పాతిరెడ్డిపాలెం సబ్ సెంటర్ పరిధిలో జరుగుతున్న సికిల్ సెల్ పరీక్షలను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధికి గురైనవాళ్లలో ఎర్రరక్త కణాలు ప్రత్యేకమైన సికిల్ (కొడవలి) రూపాన్ని సంతరించుకుంటాయన్నారు . అవి సాధారణంగా 125 రోజులు బతకాల్సి ఉండగా 25 రోజుల్లోపే చనిపోతాయని దాని వల్ల న్యుమోనియా, తీవ్రమైన కీళ్లనొప్పులు, అవయవాల వాపులు, స్ట్రోక్ వంటివి వ్యాధి లక్షణాలలు కనిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, మినీ గురుకులం హెచ్ శకుంతల, విద్యార్థులు, ఆశాలు, పాల్గొన్నారు.



## రామానుజన్ స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలి

- **పాలకీడు మండలం ఎంఈఓ ఇంజమూరి కాటయ్య**

**పాలకీడు విశాలభారతి:**

గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ భవిష్యత్తులో అనుకున్న రంగాలలో సాధించాలని పాలకీడు ఎంఈఓ ఇంజమూరి కాటయ్య అన్నారు. శుక్రవారం మ్యాథ్స్ టాలెంట్ పరీక్షలను మండల స్థాయిలో విద్యార్థులకు స్థానిక జడ్పీహెచ్ఎస్ పాలకీడులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యార్థి దశలో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచుకొని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో గెలుపొందిన అరవిందు ,సింధు, దీపిక ,దేహ శ్రీ, నీరజ్ లకు ప్రశంస పత్రంతో పాటు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ సరస్వతి సైదులు, ఉపేందర్ శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, సుభాషిని, రెహమతు, నరేష్ నర్సోజి కవిత తదితరులు పాల్గొన్నారు.



## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

- **భూత్పూరు రైతు పండగను జయప్రదం చేద్దాం**
- **ఛలో మహబూబ్ నగర్ "రైతు పండుగ"**
- **చైర్మన్ యాట గీత నరసింహ**

**ఆమనగల్లు, విశాలభారతి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యి సంవత్సర కాలం గడిచిన శుభ సందర్భంగా ఒక్క ఏడాదిలోనే అన్నదాతల సంక్షేమానికి రూ.54,280 కోట్లు ఖర్చు చేసిన ప్రజా ప్రభుత్వంలో రైతు పండుగను జయప్రదం చేయాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూరులో జరిగే రైతు పండుగకు కల్వకుర్తి నియోజకవర్గం నుండి రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలిరావాలనీ తెలిపారు. ఈ బారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర మంత్రి వర్గం సహచర మంత్రులు,ఎంపీలు ,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు హాజరవుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీ, ఈనెల 30న మరో 4 నాలుగు లక్షల మందికి రుణమాఫీ.. సంక్రాంతి నుంచి ఎకరాకు రూ.7,500 రైతు భరోసా సాయం, దేశంలోనే వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కడ్తల్ మండల అధ్యక్షులు బిచ్య నాయక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహం, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అజీమ్, వస్పుల శ్రీశైలం, ఎన్ఎస్యుఐ మండల్ అధ్యక్షులు శాబుద్దీన్, టౌన్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్ చెన్నయ్య శ్రీను పవన్ తదితరులు పాల్గొన్నారు



# రైతులకు రుణమాఫీ తెలంగాణ ప్రభుత్వమే చేసింది

- సహకార సంఘ అధ్యక్షులు ఎగ్గడి అంజయ్య

వాజేడు, విశాలభారతి:

మండల కేంద్రంలో సహకార సంఘ అధ్యక్షులు అంజయ్య . ప్రజా విజయోత్స వాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంవత్సర కాలంలోనే రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మేనని ఆయన అన్నారు. కొన్ని కారణాల వలన కొంతమందికి రుణమాఫీ కానీ రైతులకు డిసెంబర్ 9 వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తుందన్నారు. అదేవిధంగా రైతు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇవ్వడం కూడా జరుగుతుందని ఆయన అన్నారు. దళారులను ఆశ్రయించి మోసపోకుండా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి అధిక లాభాలను కష్టపడిన రైతులు పొందాలి, సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం త్వరలోనే సంక్రాంతి పండుగ కానుకగా రైతు భరోసా పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేయనుందని ఆయన అన్నారు. 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉండి రైతులను ఆదుకొని టిఆర్ఎస్ ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని ఆయన ఎద్దేవా చేశారు లేనిపోని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రభుత్వంపై విష ప్రయోగాలకు పూనుకుంటుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాథరాజు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, కాంగ్రెస్ నాయకులు చెన్నై ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
30.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## CMRF చెక్కులు పంపిణీ



మునుగోడు, విశాలభారతి:

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సానబండ గ్రామానికి చెందిన శుక్రవారం కొంక మల్లమ్మ రూ 52,000/ దొమ్మాటి సాయిలు రూ. 40,000/ దొమ్మాటి అనుష 12,000 చెక్కులు అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి ఎండి అన్వర్ పందుల భాస్కర్ జిట్టగోని యాదయ్య పందల నరసింహ దుబ్బ ప్రభాకర్ పాలకూరి మహేష్ రేవెల్లి సైదులు పందుల లక్ష్మణ్ పాల్గొన్నారు






# సృజనాత్మకత, ఇంజనీరింగ్ నైపుణ్యాల ప్రదర్శన

- గీతంలో విజయవంతంగా ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థుల ప్రాజెక్టు ఎక్స్ పో

పటాన్ చెరు,విశాలభారతి

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఇంజనీరింగ్ తొలి ఏడాది విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న అసాధారణ సృజనాత్మకత, ఇంజనీరింగ్ నైపుణ్యాలను వెలితీసేలా శుక్రవారం 'ప్రాజెక్టు ఎక్స్ పో'ను నిర్వహించారు. టెక్నాలజీ ఎక్స్ ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టీపీఈ) లాబొరేటరీలో ఏర్పాటు చేసిన ఈ ఒకరోజు పోటీలో దాదాపు పది సాంకేతిక బృందాలు తమ వినూత్న ప్రతిభను ప్రదర్శించాయి.కాయిన్ ఆధారిత మొబైల్ ఛార్జింగ్ పరికరం (అంటే మనవద్ద ఛార్జర్ లేకపోయినా బజారులో కాయిన్ వేసి ఛార్జింగ్ చేసుకునేలా), వేలిముద్ర ఆధారిత ఓటింగ్ యంత్రం (అంటే దొంగ ఓట్లు, రిగ్గింగ్ లకు మంగళం పాడేలా), మోపింగ్ రోబోట్, లైన్ ఫాలోయింగ్ రోబోట్, లైట్ సీకింగ్ రోబోట్, స్మార్ట్ బ్లైండ్ స్టిక్, రోబోటిక్ ఆర్మ్, పొగను గుర్తించే పరికరం, ఆటోమేటెడ్ వాక్యూమ్ క్లీనర్ వంటి ప్రాజెక్టులను తొలి ఏడాది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శించారు.

గీతం పూర్వ విద్యార్థి, జీరో మొబైల్ వ్యవస్థాపకుడు విజయ్, ఆయన సహ వ్యవస్థాపకులు మరో ఇద్దరితో కలిసి ఈ ప్రదర్శనలో ఉంచిన పదింటిలో మూడు ప్రాజెక్టులను విజేతలుగా ఎంపిక చేశారు. 'అత్యాధునిక ల్యాబ్ లను నెలకొల్పి విద్యార్థులకు అభ్యాసంతో కూడిన విద్యను గీతం అందించడమే గాక, వారిలో పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించడం గర్వకారణమని' విజయ్ వ్యాఖ్యానించారు. విద్యార్థులను ఆవిష్కరణల వైపు పురిగొల్పడం గీతం నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన ప్రొఫెసర్ పున్నా ఈశ్వరయ్య మాట్లాడుతూ, 'టీపీఈ ల్యాబ్ లక్ష్యం విద్యార్థి కెరీర్ ప్రారంభ దశలోనే సాంకేతిక అంశాలను పరిచయం చేయడం. ఉత్పత్తుల ను సాధించడానికి తొలి ఏడాది బీటెక్ విద్యార్థులను ప్రేరేపిస్తున్నాం. వారు ఒక కాన్సెప్ట్ తో ముందుకొచ్చి, దాని కార్యాచరణను ప్రదర్శించడానికి ఉత్పత్తిని రూపొందించాలి' అని వివరించారు.

ముగ్గురు న్యాయ నిర్ణేతలతో కూడిన వ్యవస్థాపకుల ప్యానెల్, గూగుల్, అమెజాన్ వంటి సంస్థలలో వారు సమకూర్చుకున్న అనుభవంతో ప్రతి ప్రదర్శనను నిశితంగా పరిశీలించి, వాటిని మెరుగుపరచడానికి తగిన సూచనలు, సలహాలను అందజేశారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేసి, వారు మరిన్ని ప్రాజెక్టులు చేపట్టేలా ప్రోత్సహించారు.



# నూతన పట్టు వస్త్ర అలంకరణమహోత్సవంలో హాజరైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు,విశాలభారతి:

శ్రీ రేణుక ఎల్లమ్మ పంక్షన్ హాల్ లో శుక్రవారం తీర్పారి ఆంజనేయులు యాదవ్ నాగమణి కుమారుడు భానుచరణ్ కుమార్తె సుధీర గార్ల నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో డిసిసిబి నల్గొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి జాల వెంకన్న బూడిద లింగయ్య భీమనపల్లి సైదులు కర్నాటి స్వామి పాల్వాయి జితేందర్ రెడ్డి మేకల ప్రమోద్ రెడ్డి నెల్లికంటి సత్యం జిట్ట గోని యాదయ్య జాల మని దుబ్బ ప్రభాకర్ బోయపర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# పేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, విశాలభారతి:

పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ మరియు జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు జిల్లాలోని అందరు తాసిల్దారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతి పై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం మరియు చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు కొరత ఉన్నందు వలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం మరియు చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు.

జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ ఈరోజు తమ పరిధిలోడికి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో అధికారులు మరియు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు.



# చరిత్ర గతినే మార్చిన కేసీఆర్ ఆమరణ దీక్ష

- మాజీ మంత్రులు మహమ్మద్ అలీ,సబితా ఇంద్రారెడ్డి

శేరిలింగంపల్లి,విశాలభారతి:

చరిత్ర గతినే మార్చేసిన రోజు కేసీఆర్ ఆమరణ దీక్ష చేసిన నేటి నవంబర్ 29 దీక్ష దివస్ అని మాజీ మంత్రులు మహమూద్ అలీ,శాసనసభ సభ్యులు సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.దీక్ష దివస్ ను పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పటోళ్ల కార్తీక్ రెడ్డి, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాతో కలిసి హాజరై మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకమైన మలుపు తిప్పిన రోజు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన 2009 నవంబర్ 29వ తేదీ.'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో'నని నినదించి 11 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్వరాష్ట్ర ఉద్యమ చరిత్రగా నిలిచారని వారు స్పష్టం చేశారు.

కట్టలు తెగుతున్న ప్రజాగ్రహాన్నీ,ప్రజాసంఘాల పటు త్వాన్నీ రాజకీయ ప్రక్రియగా మరల్చి,కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్ర లక్ష్యం నెరవేర్చిన ఆయన సంకల్ప దీక్ష చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. అంతకుముందు తెలంగాణ తల్లి విగ్రహం,అమరవీరుల స్థూపాలకు నివాళులు అర్పించి ,కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి,బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,శ్రేయభిలాషులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
- నెహ్రు నగర్,గోపినగర్ లో పర్యటన

శేరిలింగంపల్లి,విశాలభారతి:

శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్, గోపినగర్ లలో నూతనంగా చేపడుతున్న డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులను ఎలక్ట్రికల్,జలమండలి, జిహెచ్ఎంసి,అధికారులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యటించారు.ఈ మేరకు స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గోపి నగర్,నెహ్రూ నగర్ లలో సీసీ రోడ్ల నిర్మాణం దాదాపుగా పూర్తయినట్టేనన్నారు.మిగిలిన చోట్ల ఎమ్మెల్యే,సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే సీసీ రోడ్డు పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తానని పేర్కొన్నారు.డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న ఎలక్ట్రికల్ స్తంభాలను తొలగించి క్రమపద్ధతిగా ఏర్పాటు చేసి, కరెంట్ తీగలను,ఇండ్లపై వేలాడకుండా సరైన రీతిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఆయా విభాగాల అధికారులు స్థానికులు గోపాల్ యాదవ్, చింతకింది రవీందర్ గౌడ్,యాదగిరి గౌడ్ పాల్గొన్నారు.

# సభకు పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలిరావాలి

- విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య



కోదాడ, విశాలభారతి:

కోదాడ పబ్లిక్ ఆడిటోరియం నందు డిసెంబర్ 3న జరిగే విజయోత్సవ సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పెన్షనర్లు అందరూ హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని పెన్షనర్ల సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డితో కలిసి మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల కమ్యూటేషన్ కాలపరిమితిని కోర్టు ద్వారా ప్రభుత్వంపై పోరాడి 15 సంవత్సరాల నుండి 11 సంవత్సరాల 3 నెలలకి పూర్తయ్యే విధంగా రాష్ట్ర సంఘం రాజీలేని పోరాటం చేసి సాధించుకున్నామని అన్నారు. ఈ విధానంతో ఎంతో మంది పెన్షనర్లకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ సభకు రాష్ట్ర నాయకత్వం పాల్గొంటుందని పెన్షనర్ల సమస్యలపై భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ప్రతి ఒక్కరు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి రఘు వరప్రసాద్, జిల్లా కార్యదర్శి కె విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గోపనపల్లి తండా చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

శేరిలింగంపల్లి,విశాలభారతి:



గోపనపల్లి తండా చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని చుట్టుపక్కల వారి సాయంతో వెలికి తీశారు.ఎస్సై నాగేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం....గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం వయస్సు సుమారు 30 నుండి 40 సంవత్సరాలు గల వ్యక్తి రౌండ్ నెక్ క్రీమ్ కలర్ టీషర్ట్, కాకి కలర్ ప్యాంట్ ధరించి, కుడి చేతికి సిల్వర్ కలర్ కడియం,ఎడమ చేతికి రబ్బర్ బ్యాండ్,మృతదేహం ముఖం, మోచేతులపై చెరువులో పురుగులు,చేపలు తిన్నట్లు కనిపిస్తోందని,ఎత్తు 5.5 అడుగులు ఉంటుందని తెలిపారు.ఈత కోసం వెళ్లి మృతి చెందాడా? లేక ఎవరైన హత్య చేసి చెరువులో పడేశారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఎవరికైన ఆచూకీ తెలిస్తే చందానగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శనివారం,
30.11.2024
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily

## రాములమ్మ బ్రాండ్ మార్క్

**నరసింహులపేట, విశాలభారతి:**
మండలంలోని పెద్ద నాగారం స్టేజి గ్రామపంచాయతీ నందు మాజీ గ్రామ పాలకవర్గం మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి ఆధునిక ఆలోచనతో సమీప గిరిజన తండాలు సమీపాన గ్రామాలు ఎక్కువగా ఉండడంతో గ్రామ ప్రజల అవసరాలు మేరకు నిత్యావసరాల వస్తువులలో భాగంగా కూర కాయలు మార్కెట్ (సంత) నూ మాజీ బి ఆర్ ఎస్ డోర్నకల్ శాసనసభ్యులు డి ఎస్ రెడ్యా నాయక్ చేతుల మీదుగా ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసిన అతి తక్కువ కాలంలోనే గ్రామ పంచాయతీకి ఆర్థిక వ్యవస్థ తోపాటు సమీప వ్యవసాయదారులకు ఉపాధిని కూడా కనిపిస్తు, సమీప ప్రజల నుండి విశేషణమైన స్పందన రావడం జరుగుతుంది. ఇప్పుడు మండల కేంద్రంతో పాటు సమీప గ్రామ ప్రజలకు రాములమ్మ (సంత) ఒక బ్రాండ్ మార్క్ గా ఏర్పడింది.






# కేసిఆర్ త్యాగ ఫలం తెలంగాణ రాష్ట్రం

- **బీఆర్ఎస్ నేత వెన్నవరం ఆదర్శ్ రెడ్డి**
- **సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్ష దీక్ష దివస్**



**పటాన్ చెరు,విశాలభారతి**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ తన ప్రాణాలను సైతం త్యాగానికి సిద్ధపడి దీక్ష చేపట్టిన ఫలమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి అన్నారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన నవంబర్ 29, 2009 సందర్భంగా సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "దీక్ష ధివస్" కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి పాల్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ చచ్చుడో..' అనే నినాదంతో తెలంగాణ మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించి రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. నాడు కేసీఆర్ తన ప్రాణాలను కూడా లెక్క చేయకుండా దీక్షా దివస్ పేరుతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడంతోనే నాటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమాన్ని చేపట్టి రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదని స్పష్టం ఆదర్శ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నియోజకవర్గ ఎమ్మేలు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే పటాన్ చెరు ప్రభుత్వాసుపత్రికి జాతీయ అవార్డు

- **పేదోడి పెద్దాసుపత్రి అభివృద్ధికి మరింత కృషి**
- **శరవేగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు**
- **వైద్యులు, వైద్య సిబ్బందికి ఘన సన్మానం**

**పటాన్ చెరు,విశాలభారతి:**
ఆసియాలోని అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్ చెరు నియోజకవర్గ కేంద్రంలోని టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఉత్తమ సేవలు విభాగంలో జాతీయ స్థాయిలో ఏడవ స్థాయి అవార్డు రావడం సమిష్టి కృషి మూలంగానే సాధ్యమైందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సెంట్రల్ క్వాలిటీ సూపర్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ సమీక్షలో మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో 7వ స్థానం సాధించిన సందర్భంగా..
శుక్రవారం ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అవార్డు రావడానికి కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో. ఏరియా ఆసుపత్రికి జీవోని మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. 2012లో ఆసుపత్రి ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజలందరి మనల్ని పొందుతోందని తెలిపారు. గత దశాబ్ది కాలంలో ఆసుపత్రికి అవసరమైన ఆక్సిజన్ ప్లాంట్లు, ఆపరేషన్ థియేటర్లు , జనరేటర్లను ఏర్పాటు చేయడంతో పాటు సిఎస్సార్ నిధులతో వివిధ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. మొదటి ప్రయత్నంలోనే జాతీయస్థాయిలో ఏడవ స్థానం దక్కడం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి గర్వకారణమని ఎంఎల్ఏ జిఎంఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ మరిన్ని అవార్డులు సాధించాలని అభిలాషించారు. ఆసుపత్రి అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. 350 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పటాన్చెరులో చేపడుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అతి త్వరలో ప్రారంభించేందుకు సలహాలు చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవ అందిస్తున్న పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రజలందరూ సద్వినియం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లలిత సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ప్రభాకర్, జిల్లా వైద్యాధికారి గాయత్రీ, డిసిహెచ్ఎస్ అధికారి సంగారెడ్డి, మాజీ జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, విజయభాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దశరథ రెడ్డి, ఎంపీడీవో యాదగిరి, ఎమ్మార్వో రంగారావు, కంకర సీనయ్య, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, ఆస్పత్రి సూపరింటెంట్ శ్రీనివాసరెడ్డి, ఆర్ఎంవో ప్రవీణ, ఆస్పత్రి మాజీ సూపరింటెండెంట్ వసుందర, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహా రెడ్డి, అఫ్జల్, వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# సిఎం సహయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

- **బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి**
- **లబ్ధిదారునికి చెక్కు అందజేసిన పార్టీ అధ్యక్షుడు,డివిజన్ ఇంచార్జ్ బోమ్మక్ విశ్వనాథ్**

**మేడిపల్లి,విశాలభారతి:**
పార్టిలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్ ఈస్ట్ బృందావన్ కాలనీకి చెందిన సిద్దేశ్వర్ అనారోగ్యానికి గురి కావడంతో ఆయన వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహయ నిధికి దరఖాస్తు చేయగా వచ్చిన 35 వెయ్యిల 500రూపాయల చెక్కును బోడుప్పల్ బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,డివిజన్ ఇంచార్జ్ బొమ్మక విశ్వనాథ్ లు బీఅర్ఎస్ కార్యాలయంలో లబ్ధిదారు కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.ఈ సంధర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి,బొమ్మక్ విశ్వనాథ్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు .ఈ మేరకు నగర అధ్యక్షుడు మాట్లాడుతూ అభాగ్యులకు అపన్న హస్తం లాంటిది ముఖ్యమంత్రి సహాయనిధి అన్నారు.కార్పోరెషన్ లోని బీఅర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా మేం వెన్నంటి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్,కాటేపల్లి రామచంద్ర రెడ్డి,కొత్త చక్రపాణి గౌడ్,బందారం శ్రీధర్ గౌడ్,ఎండి అలీం ,19వ డివిజన్ అధ్యక్షులు తిరునారి ప్రసాద్, తిరుపతి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# దీక్ష దివస్ కు భారీగా తరలిన గులాబీ శ్రేణులు

**పటాన్ చెరు,విశాలభారతి**
తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా అందరిని ఏకం చేస్తూ కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు నవంబర్ 29, 2009 తేదిని గుర్తు చేసుకుంటూ కందిలోని సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మహిళలు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లపూర్ మాజీ సర్పంచ్ సోమీ రెడ్డి, తెల్లాపూర్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భర్త వేధింపులు భరించలేక మహిళ ఆత్మహత్య

- **చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**

**శేరిలింగంపల్లి - విశాల భారతి**




గత కొన్ని నెల రోజులుగా సమాజంలో ఆత్మహత్యల వార్తలు ప్రతీ రోజూ వింటూనే ఉన్నాం.ఏ చిన్న చితక సమస్య వచ్చినా,పెద్ద సమస్యగా వాటిని తట్టుకోలేక అనేక మంది బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.ఆర్థిక సమస్యలు,కుటుంబ కలహాలకు,ఉద్యోగం, వ్యాపారం,ప్రేమ,పెళ్లి, భార్యా లేదా భర్త వేధింపులు ఇలా అనేక విషయాల్లో కొంత మంది యువతీ,యువకులు, మహిళలు పురుషులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుని తమ విలువైన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మహత్యల పాల్పడుతున్నారు. ఎలాంటి సమస్య వచ్చిన ధైర్యంగా ఎదుర్కొని నిలబడాలే కానీ ఆత్మహత్య మహా పాపం.ఐతే సమస్యల ఊబిలో చిక్కుకుపోయిన పలువురు వాటిని నుంచి బయటకురాలేక తమ ప్రాణాలు పణంగా పెడుతున్నారు.సరిగ్గా చందానగర్‌లోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకోవడంశోచనీయం. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరు,మున్నీరుగా విలపిస్తున్నారు.హైదారాబాద్ చందానగర్‌లో ఓ మహిళ ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. భర్త నర్సింగ్ రావుతో కలిసి చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శంకర్ నగర్‌లో స్రవంతి(35) అనే మహిళ నివాసం ఉంటోంది.అయితే నిన్న (గురువారం) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. అంతకుముందు సోదరుడు సుధీర్‌కు స్రవంతి ఫోన్ చేసింది. అయితే డ్రైవింగ్‌లో ఉన్న సుధీర్ స్రవంతి కాల్‌ను లిఫ్ట్ చేయలేదు.ఆ తరువాత మూడు సార్లు కాల్ చేసినప్పటికీ స్రవంతి లిఫ్ట్ చేయలేదు.ఆపై స్రవంతి ఆత్మహత్య చేసుకున్నట్లు సుధీర్‌కు సమాచారం అందింది.దీంతో వెంటనే అతను హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నాడు. అలాగే స్రవంతి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని సోదరుడు సుధీర్ కుటుంబ సభ్యులకు చెప్పాడు. కాగా తన బావ నర్సింగ్ రావు వేధింపులు తాళలేక తన సోదరి ఆత్మహత్యకు పాల్పడినట్లు సుధీర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. మృతురాలు స్రవంతి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



# గొండ్రియాల పిఏసిఎస్ లో ఘనంగా రైతు పండుగ

**అనంతగిరి, విశాలభారతి:**
మండల పరిధిలోని గొండ్రియల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రైతే రాజు రైతు పండుగను చైర్మన్ నెలకుర్తి ఉషారాణి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న పథకాలను రైతులందరూ సద్విని చేసుకోవాలని చైర్మన్ ఉషారాణి కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలని దళారుల మాటలకు మోసపోవద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వాడొక పూర్ణయ్య సొసైటీ డైరెక్టర్లు, సీఈవో రమేష్, సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



# షిర్డీసాయి కాలనీలో అయ్యప్ప స్వామి 7వ మహా పడిపూజ

- **పాల్గొన్న కాంగ్రెస్ నేత కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్ చెరు,విశాలభారతి**
అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని షిర్డీ సాయి కాలనీలో కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ అయ్యప్ప స్వామి 7వ మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరై స్వామి వారి పూజలు పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులు మాలధారులు భారీ సంఖ్యలో తరలివచ్చి అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్, భ్రమరాంబిక ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, అమీన్ పూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, అయ్యప్ప స్వాములు నర్ర పక్షపతి, సంజీవరెడ్డి తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గడ్డివాము దగ్ధం.. తృటిలో తప్పిన ప్రమాదం

**అనంతగిరి, విశాలభారతి:**
మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి గడ్డిమోపులు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం గ్రామంలో మల్లెల అప్పయ్య అనే రైతు గడ్డివాములు ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా ఇంటి దగ్గరకు రాగానే పైన ఉన్న విద్యుత్ తీగలు ఆనుకొని మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన రైతు చాకచక్యంగా వ్యవహరించి రైతు ట్రాక్టర్ లిఫ్ట్ సాయంతో గడ్డిమోపులను కింద పడివేయడం జరిగింది ప్రాణ నష్టం ఎలాంటిది జరగకపోవడంతో గ్రామాల్లో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు సుమారు 10వేల రూపాయలు మేర ఆస్తి నష్టం జరిగింది సంభవించింది ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు తెలిపారు.



## నందమూరి మోక్షజ్ఞ చరిష్మాటిక్ న్యూ స్టిల్ రిలీజ్

విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు మనవడు, అగ్రహీరోపొలిటీషియన్ నందమూరి బాలకృష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్ డైరెక్టర్ క్రియేటివ్ జెమ్ ప్రశాంత్ వర్మ దర్శకత్వం వహించే క్రేజీ ప్రాజెక్ట్‌తో గ్రాండ్‌గా అరంగేట్రం చేయబోతున్నారు. మోక్షజ్ఞ తొలి చిత్రం ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU)లో భాగం అవుతుంది. మెమరబుల్ పెర్ఫార్మెన్స్ తో అలరించడానికి మోక్షజ్ఞ నటన, ఫైట్లు, డ్యాన్స్‌లలో ఇంటెన్స్ ట్రైనింగ్ పొందారు. మోడరన్, స్టైలిష్ లుక్‌లో అద్దంలోకి చూస్తున్న మోక్షజ్ఞ కొత్త స్టిల్ విడుదలైంది. ఈ స్టిల్ అతని నేచురల్ చరిష్మా, కాన్ఫిడెన్స్ ని ప్రజెంట్ చేస్తోంది. పర్ఫెక్ట్ స్టైల్ చేసిన హెయిర్, గడ్డంతో, చెక్ షర్ట్ ధరించి అద్భుతంగా కనిపించారు. అతని స్లీక్ ఎప్పిరియన్స్ తెలుగు చిత్ర పరిశ్రమలో కాబోయే ప్రామిసింగ్ స్టార్‌ని సూచిస్తుంది. ఎమ్ తేజస్విని నందమూరి ప్రెజెంటర్ గా, లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ ప్రాజెక్ట్‌ను నిర్మించనున్నారు. మోక్షజ్ఞ పుట్టినరోజున అనౌన్స్ చేసిన ఈ చిత్రం ఇప్పటికే సంచలనం సృష్టించింది. పౌరాణిక ఇతిహాసం నుంచి ప్రేరణ పొందిన ఈ చిత్రం ప్రీప్రొడక్షన్ చివరి దశలో ఉంది.

## 'విడాముయర్చి'.. అంచనాలు పెంచుతోన్న టీజర్



అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'విడాముయర్చి'. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదలవుతుంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా రీసెంట్‌గానే షూటింగ్‌ను పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను కంప్లీజ్ చేసుకుంటోంది. తాజాగా 'విడాముయర్చి' టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే సినిమాలో హీరో అజిత్ కుమార్ డిఫరెంట్ అవతార్‌లో కనిపిస్తున్నారు. ప్రపంచమంతా నిన్ను నమ్మకపోయినా పరావాలేదు.. నిన్ను నువ్వు నమ్ముకో.. అనే కాన్సెప్ట్‌తో సినిమా యాక్షన్ బేస్డ్ మూవీగా తెరకెక్కింది. అజిత్ దేని కోసమో అన్వేషిస్తున్నారు.. చివరకు తనకు కావాల్సిన దాని కోసం విలన్స్ భరతం పడుతున్నారు. తాను సాధించాల్సిన లక్ష్యం కోసం ఏం చేయటానికైనా, ఎంత దూరం వెళ్లటానికైనా, ఎవరినైనా ఎదిరించేలా ఇప్పటి వరకు కనిపించని ఓ వైవిధ్యమైన పాత్రలో ఆయన మెప్పించబోతున్నారు అజిత్. టీజర్‌తో సినిమాపై ఉన్న అంచనాలు నెక్స్ట్ లెవల్‌కు చేరుకున్నాయి. ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్స్‌తో భారీ బడ్జెట్ చిత్రాలు, డిఫరెంట్ కంటెంట్ బేస్డ్ సినిమాలను నిర్మిస్తోన్న టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్. ఈ సంస్థ అధినేత సుభాస్కరన్..'విడాముయర్చి' సినిమాను నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. ఆద్యంతం ఆకట్టుకునే ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలతో పాటు విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడిగా పేరున్న మగిళ్ తిరుమేని అజిత్‌తో ఈ భారీ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. అజిత్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బ్లాక్ బస్టర్ మూవీ 'మంగాత' (తెలుగులో గ్యాంబ్లర్)లో అజిత్ కుమార్, త్రిష, యాక్షన్ కింగ్ అర్జున్ త్రయం తమదైన నటనతో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు మరోసారి వీరు ముగ్గురు ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. అలాగే విడాముయర్చిలో ఆరవ్, రెజీనా కసాండ్ర, నిఖిల్ తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. వారి పాత్రలను కూడా టీజర్‌లో రివీల్ చేశారు. అలాగే సినిమాను సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## గెట్ రెడీ.. డబుల్ ట్రీట్ ఇవ్వబోతున్న త్రిష



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్.ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.



## ఘనంగా జరిగిన సుచిరిండియా ఫౌండేషన్ 'సంకల్ప్ దివాస్'

సుచిరిండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్స్, లలితా కళాతోరణంలో 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం ఘనంగా జరిగింది. మానవతావాది, వ్యాపారవేత్త లయన్ డాక్టర్ వై. కిరణ్ తన పుట్టినరోజుని పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం నవంబర్ 28న 'సంకల్ప్ దివాస్'ను నిర్వహిస్తున్నారు. సమాజానికి సేవ చేయడంలో మాత్రమే కాకుండా, సమాజానికి సేవ చేస్తున్న ప్రముఖులని గుర్తించి, వారిని సత్కర్తించడంలోనూ లయన్ డాక్టర్ వై. కిరణ్ ముందుంటారు. ఈ క్రమంలోనే 'సంకల్ప్ దివాస్' కార్యక్రమం ద్వారా ప్రముఖుల సేవలను గుర్తించి వారిని 'సంకల్ప్ కిరణ్ పురస్కారం'తో సత్కరిస్తుంటారు. రెండు దశాబ్దాలుగా, ప్రతి ఏడాది గొప్ప మానవతావాదులను గుర్తించి వారిని సత్కరిస్తున్నారు. వారిలో అన్నా హజారే, కిరణ్ బేడీ, సుందర్‌లాల్ బహుగుణ, సందీప్ పాండే, జోకిన్ అర్పుతం, మేరీ కోమ్ వంటి ఎందరో ప్రముఖులు ఉన్నారు. ఈ సంవత్సరం 'సంకల్ప్ దివాస్'లో ప్రముఖ నటుడు, రియల్ హీరో సోనూసూద్ ను 'సంకల్ప్ కిరణ్ పురస్కారం'తో సత్కరించారు. వైభవంగా జరిగిన ఈ వేడుకకు భారత్‌బల్గేరియా రాయబార కార్యాలయ అంబాసిడర్ హెచ్.ఈ. నికోలాయ్ యాంకోవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సోనూసూద్ మాట్లాడుతూ, "ఈ ప్రతిష్టాత్మక పురస్కారం పొందటం గౌరవంగా భావిస్తున్నాను. సోదరుడు కిరణ్ గారు చాలా గొప్ప వ్యక్తి. ఆయన చేసే గొప్ప సేవా కార్యక్రమాల గురించి తరచూ వింటుంటాను. అలాంటి వ్యక్తితో వేదికను పంచుకోవడం గర్వంగా ఉంది. నేను కిరణ్ గారిని కలవకముందే, ఆయన గొప్పతనం గురించి ఎంతో విన్నాను. ఈ ప్రత్యేక పిల్లలు రియల్ హీరోలు. వారితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. నాకు ఈ అదృష్టాన్ని కలిగించిన కిరణ్ గారికి కృతజ్ఞతలు. కిరణ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని సమాజానికి సేవ చేయడానికి అందరూ ముందుకు రావాలి. ఆయన తలపెట్టిన సంకల్ప్ దివాస్ కి నా వంతు సహకారం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలియజేస్తున్నాను. హైదరాబాద్ తో నాకు ప్రత్యేక అనుబంధముంది. నేను పంజాబీ అయినప్పటికీ ఆంధ్ర, తెలంగాణ ప్రజలు నాపై ఎంతో ప్రేమ చూపిస్తుంటారు. అందుకే నేను తెలుగువారిని కుటుంబసభ్యులలాగా భావిస్తాను. లాక్ డౌన్ సమయంలో మనం ఎంత సంపాదించం అనే దానికంటే, మనం సమాజానికి ఏం చేశాం అనేదే ఎక్కువ సంతృప్తిని ఇస్తుందని గ్రహించాను. అప్పటినుంచి కిరణ్ గారిలా తోచిన సాయం చేస్తున్నాను. ఈ తరంతో పాటు, భవిష్యత్ తరాలు కూడా సమాజ సేవ వైపు అడుగులు వేసేలా కిరణ్ గారు స్ఫూర్తి నింపుతున్నారు. కిరణ్ గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను." అన్నారు.



## డ్రింకర్ సాయి నుంచి లిరికల్ సాంగ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా నుంచి 'బాగి బాగి..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'బాగి బాగి..' లిరికల్ సాంగ్ ను శ్రీ వసంత్ మంచి బీట్ తో కంపోజ్ చేయగా, చంద్రబోస్ క్యాచీ లిరిక్స్ అందించారు. జావెద్ అలీ ఎనర్జిటిక్ గా పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే 'సర్రంటు కరెంటు షాక్ కొట్టినట్టు, నరాలు గుర్రాలై దౌడు తీసినట్టు, బుర్రంత గిర్రంటు సుట్టు తిరిగినట్టు, కిర్రెక్కి కిర్రాకు లవ్వు పుట్టినట్టు బాగి బాగి బాగి సూడరాదే కొంచెం ఆగి, బాగి బాగి బాగి గుండె కొట్టుకుందె కొంచెం ఆగి...' అంటూ యూత్ ఫుల్ లవ్ సాంగ్ గా ఆకట్టుకుంటుందీ పాట. ఈ సాంగ్ లో హీరో ధర్మ చేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్ మెంట్స్ హైలైట్ గా నిలుస్తున్నాయి.

## వికటకవి' టెక్నీషియన్‌గా ఓ డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్

కాస్ట్యూమ్ డిజైనర్ జోశ్యుల గాయత్రి దేవి



"ఓటీటీల్లో, వెబ్ సిరీస్‌లకు పని చేయటం అనేది యంగ్ టాలెంట్, యంగ్ టెక్నీషియన్స్‌కు గుడ్ ప్లాట్‌ఫామ్స్. అయితే వర్క్ పరంగా ఎప్పటికప్పుడు హిందీ, ఫ్రెంచ్, కొరియన్ వంటి ప్రాజెక్ట్స్ ను చూస్తుంటాను. బిజీగా ఉన్నామని అప్‌డేట్ కావటం మానుకోలేం" అని అన్నారు కాస్ట్యూమ్ డిజైనర్ జోశ్యుల గాయత్రి దేవి. తాజాగా ప్రముఖ ఓటీటీ చానెల్ జీ5లో స్ట్రీమింగ్ అవుతోన్న డిటెక్టివ్ వెబ్ సిరీస్ 'వికటకవి' సిరీస్‌కు ఆమె వర్క్ చేశారు. నరేష్ అగస్త్య, మేఘా ఆకాష్ ప్రధాన పాత్రల్లో ప్రదీప్ మద్దాలి దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.టి.ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్యాషనేట్ ప్రొడ్యూసర్ రామ్ తాళ్లూరి వికటకవి వెబ్ సిరీస్‌ను నిర్మించారు. ఈ వెబ్ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ ZEE5 నవంబర్ 28 నుంచి స్ట్రీమింగ్ చేస్తోంది. ఈ పీరియాడిక్ డిటెక్టివ్ వెబ్ సిరీస్‌లో తన వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్ గురించి కాస్ట్యూమ్ డిజైనర్ జోశ్యుల గాయత్రి దేవి ఇంటర్వ్యూ.... నేను పుట్టింది విజయనగరం.. పెరిగిందంతా చెన్నై. ఇంటర్ వరకు చెన్నైలోనే చదువుకున్నాను. కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశాను. సామ్ సంగ్‌లో జాబ్ చేశాను. తర్వాత మైక్రోసాఫ్ట్‌లో జాయిన్ అయ్యాను. ఆ సమయంలో నేను హైదరాబాద్ వచ్చాను. ఇండియా డెవలప్‌మెంట్ సెంటర్‌లో డెవలపర్‌గా వర్క్ చేశాను. మూడేళ్లు హైదరాబాద్‌లో వర్క్ చేసిన తర్వాత కొన్ని వ్యక్తిగత కారణాలతో జాబ్‌కి రిజైన్ చేసేశాను. జాబ్ రిజైన్ చేసిన తర్వాత బ్రేక్ తీసుకుందామని అనుకున్నాను. ఆ సమయంలోనే ఫ్యాషన్ డిజైనింగ్‌లో జాయిన్ అయ్యాను. ఇంట్లో కుట్లు, అల్లికలు నేర్పించటం వల్ల అయితే కూడా ఫ్యాషన్ డిజైనింగ్ చేస్తే బిజినెస్ పెట్టటానికి బావుంటుందనిపించింది. నలబై ఏళ్లు వచ్చిన తర్వాత బోటిక్ బిజినెస్ పెడదామని అనుకుంటుండేదాన్ని. కానీ.. ఎలాగూ జాబ్ రిజైన్ చేశాం కదా.. ఇప్పుడు బోటిక్ బిజినెస్ పెడదామని నిర్ణయానికి వచ్చాను. దాంతో హాంస్టెగ్‌లో ఏడాదిపాటు ఫ్యాషన్ డిజైనింగ్ డిప్లొమా కోర్స్ చేశాను. కోర్స్ కాగానే ఫ్యాషన్ షో కూడా చేశాను. ఆ తర్వాత ఏడాదిలోనే నన్ను మెంటర్‌గా కూడా పిలిచారు... అది కూడా చేశాను. ఎంత ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ చేసినప్పటికీ ఓ గార్మెంట్ చేయాలంటే ఎగ్జిక్యూషన్ కూడా మాకు వచ్చి ఉండాలి. సర్వం శక్తి మయం సిరీస్‌కు పని చేయటం నాకు వికటకవి సిరీస్‌కు వర్క్ చేయటానికి ఎంతగానో హెల్ప్ అయ్యింది. నిజానికి సర్వం శక్తిమయం సిరీస్ తర్వాత పీపుల్ మీడియా బ్యానర్ సంస్థ నిర్మించిన సిరీస్ హరికథకు వర్క్ చేశాను. అది కూడా పీరియాడిక్ సిరీస్ 90వ దశకం కథ,కథనంతో రూపొందింది. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. త్రీరోజెస్ ఫేమ్ మ్యాగీ ఈ సిరీస్‌ను డైరెక్ట్ చేశారు. దీంతో పాటు వికటకవి సిరీస్‌కు వర్క్ చేసే అవకాశం ఒకేసారి వచ్చింది. పీరియాడిక్ సిరీస్‌ల్లో హరికథ ముందుగా స్టార్ట్ అయ్యింది. ఒక సిరీస్ షూట్ ఉన్నప్పుడు మరో సిరీస్ షూట్ లేకుండా ఉండటం కూడా కాస్త కలిసొచ్చింది. అలాగే హరికథ చేసిన వర్క్ వికటకవి విషయంలో హెల్ప్ అయ్యిందనే చెప్పాలి. ఇలాంటి డిఫరెంట్ కాన్సెప్ట్ సిరీస్‌లకు వర్క్ చేయటం అనేది రెగ్యులర్‌గా సాధ్యంకాదు. అవకాశం వచ్చినప్పుడు అందిపుచ్చుకోవాలంతే.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.